నేటి దినపత్రిక

# సూర్య

18వ వసంతంలోకి

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

బుధవారం | 23 ఏప్రిల్ 2025 | పేజీలు 8

పరిశ్రమల ఏర్పాటుకు జాప్యం లేకుండా

## అనుమతులు ఇవ్వాలి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు జాప్యం లేకుండా సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నెల్లూరు కలెక్టరేట్‌లోని శంకరన్‌హాలులో జిల్లా పరిశ్రమలు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తుల పురోగతి, క్లస్టర్ డెవలప్‌మెంటు ప్రోగ్రాం మొదలైన అంశాలను జిల్లా పరిశ్రమల శాఖ జీఎం ప్రసాద్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఏర్పాటవుతున్న పరిశ్రమలకు సంబంధించి అన్ని అనుమతులను ఆయా శాఖల అధికారులు సింగిల్‌డెస్క్ పోర్టల్ ద్వారా సత్వరమే మంజూరు చేయాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి నిర్దిష్ట గడువు కంటే ముందుగా అనుమతులు ఇవ్వాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు భూసేకరణ, మౌలిక వసతుల ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రింటింగ్, రెడిమేడ్ క్లస్టర్ డెవలప్ ప్రోగ్రాంపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వం క్లస్టర్ డెవలప్‌మెంటుకు రూ.కోట్లు కేటాయించిందని, క్లస్టర్లు మంజూరైన నిర్వాహకులు కూడా ప్రత్యేక శ్రద్ధతో ముందుకొచ్చి సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా లో పలు పరిశ్రమలకు సబ్సిడీ ప్రోత్సాహాలను వెంటనే మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని జీఎం, లీడ్ బ్యాంక్ మేనేజర్‌ను ఆదేశించారు. సమావేశంలో డీఎఫ్ఓ మహబూబ్ బాషా ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ వెంక టరమణ, డ్వామా పీడీ గంగాభవాని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ అశోక్‌కుమార్, కమిటీ సభ్యులు ఏపీకే రెడ్డి, ఒమ్మిన్ సతీష్‌కుమార్, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఢిల్లీ పర్యటనలో ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ఢిల్లీ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు. టీడీపీ ఎంపీలతో కలిసి కేంద్ర మంత్రులను సీఎం చంద్రబాబు కలిశారు. ఈ మేరకు రాష్ట్రానికి వివిధ అంశాలపై ఆయన కేంద్ర మంత్రులకు వివరించారు. ఈ పర్యటనలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొని కేంద్ర హోంశాఖ మంత్రి అమి త్‌షా, కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్, కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్, కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్‌ను కలిశారు. పలు అంశాలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. పర్యటనలో కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌తోపాటు తదితరులు ఉన్నారు.

సంపూర్ణ అక్షరాస్యతతో..

## సామాజిక మార్పు సాధ్యం



- 100 రోజుల పాటు సాగే వయోజన విద్యా కేంద్రాలతో 100 శాతం అక్షరాస్యత సాధిద్దాం
- సంపూర్ణ అక్షరాస్యతా ఉద్యమంలో స్థానిక నాయకులు భాగస్వాములు కావాలి
- వయోజన విద్యా కేంద్రాల నిర్వహణకు వీపీఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుంది
- నిరక్షరాస్యత నిర్మూలన కార్యక్రమాన్ని చదువుకున్న ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా స్వీకరించాలి
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి





**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

సంపూర్ణ అక్షరాస్యత ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కోవూరు గ్రామంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో జిల్లా వయోజన విద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కమ్యూనిటి మొబిలైజర్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆనంద్‌తో కలిసి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కలెక్టర్‌తో కలిసి ఆమె జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ.. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిల సహాయ సహకారాల కారణంగానే సంపూర్ణ అక్షరాస్యత కార్యక్రమాన్ని కోవూరు నియోజకవర్గం నుంచి శ్రీకారం చుట్టామన్నారు. నిరక్షరాస్యులైన వయోజనులు గుర్తించి వారికి విద్యాబోధన చేయడంలో మొబిలైజర్ల పాత్ర కీలకమన్నారు. మొబిలైజర్ల సేవకు గుర్తింపుగా స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవాల సందర్భంగా ప్రశంశా పత్రాలు అందజేస్తామన్నారు. అలాగే వయోజన విద్యాకేంద్రాలలో విద్యనభ్యసించిన ప్రతిభావంతులైన వారికి ఉపాధి పనులలో మస్టర్స్ వేయడం లాంటి శారీరిక శ్రమ లేనివిధంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.

అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. నిరక్షరాస్యత నిర్మూలన కార్యక్రమాన్ని చదువుకున్న ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా స్వీకరించాలని పిలుపునిచ్చారు. అక్షరాస్యత అనేది అభివృద్ధికి సూచిక లాంటిదన్నారు. కోవూరు నియోజకవర్గంలో 15 సంవత్సరాలు పైబడ్డ వారిలో దాదాపు 22 వేల మంది నిరక్షరాస్యులు ఉన్నారన్న విషయం ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. 100 రోజుల పాటు నిర్వహించే ఈ వయోజన విద్యాబోధన కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా 200మంది మొబిలైజర్లతో పాటు

-మిగతా 2లో

## హత్య కేసులో.. ఇద్దరు నిందితులు అరెస్ట్

2 లో



అంగన్వాడీలలో పిల్లలకు పౌష్టికాహారం

## సక్రమంగా అందించాలి



2లో

కలెక్టర్ ఆనంద్

పోప్ ఫ్రాన్సిస్ మృతి పట్ల

## ఎంపీ వేమిరెడ్డి సంతాపం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** క్యాథలిక్‌ల అత్యున్నత మత గురువు పోప్ ఫ్రాన్సిస్ మరణం పట్ల నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సంతాపం తెలిపారు. పోప్ ఫ్రాన్సిస్ అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. సామాజిక న్యాయం, ప్రపంచ శాంతికి ఆయన అవిశ్రాంతంగా పోరాటం చేశారని కొనియాడారు. లక్షలాది మందికి స్ఫూర్తినిచ్చిన ఆధ్యాత్మిక గురువు పోప్ ఫ్రాన్సిస్ మరణం తనకు బాధ

-మిగతా 2లో

# ఆత్మకూరులో మండుతున్న ఎండలు

## తీవ్రమవుతున్న వడగాడ్పులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో, ఈ ప్రాంతంలో ఎండలు కొద్దిరోజులుగా మండిపోతున్నాయి. వడగాడ్పులు తీవ్రమౌతున్నాయి. ప్రతిరోజూ ఆత్మకూరులో 42నుండి 44డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతుండగా మంగళవారం 46 డిగ్రీలుగా నమోదైంది. ఈ ఎండల తీవ్రతతో ఉదయం 10గంటల నుండే వీధులన్ని నిర్మానుష్యంగా ఉంటున్నాయి. అవసరమై రాక పోకలు సాగించే వారి పరిస్థితి అత్యంత ఇబ్బందికరంగా, ఆందోళనకరంగా ఉంటోంది. తరచూ విద్యుత్‌సరఫరాకు అంతరాయం కలుగుతుండడంతో ఉక్కపోతతో జనాలు అల్లాడుతున్నారు. చంటిబిడ్డలను ఏదేని హాస్పిటల్స్‌కు లేదా ఇతరత్రా తీసుకెళ్ళాలంటే తల్లిదండ్రులు తీవ్రంగా ఆందోళనకు గురవు తున్నారు. ఏప్రెల్‌మాసంలోనే ఇంతటి ఎండలు ఉండగా ఇక మేనెలలో ఎలాంటి పరిస్థితి ఉంటుందో అంటూ సర్వత్రా ఆందోళనకు గురవుతున్నారు. తీవ్రంగా కాస్తున్న ఎండలు, వీస్తున్న వడగాడ్పులు, అప్పుడప్పుడూ ఉరుములు, పిడుగుల హెచ్చరికలతో జనాల జీవనంఅత్యంత ఆందోళన కరంగా ఉంటోంది. కాగా రాష్ట్ర విపత్తులనిర్వహణా సంస్థ మాత్రం ఉరుములు, పిడుగుల హెచ్చరికల సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేస్తున్నారు. దాహార్తి తీర్చేందుకు అక్కడక్కడగా పలుసంస్థల వారు చలివేంద్రలను ఏర్పాటు చేస్తున్నారు. అవసరమైతే తప్ప ప్రజలు ఎండ సమయాల్లో బయట తిరగరాదని, ఉపాధిహామీకూలీలు ఉదయం 10గంటలలోగానే పనులు పూర్తిచేసుకోవాలని అధికారులు కోరు తున్నారు. ఈ ఎండల తీవ్రత వలన వ్యాపారాలు కూడా కుటుంపడుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. గ్రామాలనుండి వచ్చే జనాలకోసం అక్కడ క్కడా చలువపందిరిలు వేయాలని పలువురు కోరుతున్నారు. చలివేంద్రలను కూడా అడుగడునా ఏర్పాటు చేయాలని కూడా కోరుతున్నారు. వైద్య, ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎండతీవ్రత, వడగాడ్పుల సమ యంలో అవసరమైన ప్రాథమిక చికిత్సలకు అందుబాటులో ఉండాలని కోరుతున్నారు.

# నరసింహస్వామి దేవస్థానం ఫెస్టివల్ కమిటీ చైర్మన్‌గా ఇందుపూరు అచ్యుత శంకర రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం ఫెస్టివల్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన ఇందుపూరు అచ్యుత శంకర రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో కలసి మంగళవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. వారితో పాటు నెల్లూరు జిల్లాలో మే 6 నుండి మే 16 వరకు దేవస్థానంలో జరిగే వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణ కోసం ఏర్పాటైన ఫెస్టివల్ కమిటీ సభ్యులు కూడా మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు పలు అంశాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్యతో పాటు ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఫెస్టివల్ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాల నిర్వహణ కోసం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అందిస్తున్న అన్ని రకాల సహాయ సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. దేవస్థానం అభివృద్ధి, ఉత్సవాల విజయవంతమైన నిర్వహణ కోసం మంత్రి ఆనం చేసిన మద్దతు అభినందనీయం అని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్, సభ్యులు మంత్రి ఆనంకు ధన్యవాదాలు తెలియజేస్తూ బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అందరి సహకారం కోరారు. అనంతరం ఫెస్టివల్ కమిటీ చైర్మన్‌ను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాద పూర్వకంగా సత్కరించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, నెల్లూరు రూరల్ పొలిటికల్ మేనేజర్ జలదంకి సుధాకర్, పామూరు సుధాకర్ రెడ్డి, నూకరాజు మదన్ కుమార్ రెడ్డి, కాకుపల్లి శివ తదితరులు ఉన్నారు.

# పేదలకు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెరుగైన వైద్య సేవలు అందించాలి




- వైద్యులు ఆసుపత్రి అభివృద్ధికి కమిటీ సభ్యుల సహకారం తీసుకోండి
- ఆసుపత్రిలో మెరుగైన వసతుల కల్పనకు కృషి
- జిల్లా కలెక్టర్ ఆనంద్

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** పేదలకు మెరుగైన వైద్యసేవలందించడమే లక్ష్యంగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ సూచించారు. మంగళవారం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఆసుపత్రి సూపరింటెండెంట్ సిద్దానాయక్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మడపర్తి శ్రీనివాసులు, సయ్యద్ అబీదా సుల్తానా, వీరబ్రహ్మారెడ్డి, మొగరాల సురేష్, వైద్యులు, సిబ్బంది హాజరయ్యారు. తొలుత డిసెంబరు 18న నిర్వహించిన కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు, ప్రస్తుత సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధికి ప్రతిపాదించిన అజెండా అంశాలను డిప్యూటీ కలెక్టర్ మహేశ్వర్‌రెడ్డి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఆసుపత్రి ఆవరణలో షాపులను ఏర్పాటు చేసి వాటి ద్వారా వచ్చే అద్దెను ఆసుపత్రి అభివృద్ధికి వినియోగించుకునేందుకు అజెండాలో ప్రతిపాదించారు. ఆసుపత్రి ఆవరణలో వున్న ఎఆర్‌టి సెంటర్‌కు వాటర్ సప్లయ్‌కు రూ.8లక్షల అంచనాలతో పనుల ఆమోదం కోసం ప్రతిపాదించారు. ఆసుపత్రిలో నాలుగుచోట్ల ఆర్వో వాటర్ ప్లాంట్ల ఏర్పాటుకు రూ.80వేల ఖర్చు చేసేలా ప్రతిపాదించారు. ఆసుపత్రిలో 100 చైర్స్, ఎస్‌ట్కెప్ చెర్స్ 40, ఎగ్జిక్యూటీవ్ టెబుల్స్ 20, వాల్‌మౌంటెన్ ప్యాన్స్ 60, రిఫ్రిజిరేటర్స్-20, అల్మారాలు-10 కొనుగోలుకు ఆరోగ్యశ్రీ నిధులు వినియోగానికి అనుమతి కోరుతూ కమిటీ ముందు ప్రతిపాదించారు. ఎంసిహెచ్ బ్లాక్ 3వ ఫ్లోర్‌లో ఫ్లోరింగ్, ఇతర మరమ్మతులకు రూ.4 లక్షలు, ఆసుపత్రిలో పలు విభాగాల్లో 26 ఏసీల కొనుగోలుకు అనుమతి కోరుతూ కమిటీ ముందు ప్రతిపాదించారు. ఫార్మసీ విభాగంలో వాక్ ఇన్ కూలర్, స్టేకర్ విత్ పెల్లెట్స్ కొనుగోలు చేయాలని అజెండాలో ప్రతిపాదించారు. అజెండాలోని అంశాలపై కలెక్టర్, కమిటీసభ్యులు, వైద్యులు, సిబ్బంది క్లుప్తంగా చర్చించి అందరి ఆమోదం మేరకు అజెండాను ఆమోదించారు. అలాగే ఆసుపత్రిలో వున్న పేయింగ్ గదులను రూ.500చొప్పున అద్దెకు ఇచ్చేలా నిర్ణయించారు. ఆసుపత్రిలో ఖాళీగా 60స్టాఫ్ నర్సుల పోస్టుల భర్తీకి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గతం కంటే కూడా ఇప్పుడు ఆసుపత్రి పరిస్థితి మెరుగుపడిరదని, వైద్యులు, అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి రోగులకు నాణ్యమైన వైద్యసేవలందించాలన్నారు. ఆసుపత్రి నిర్వహణకు అవసరమైన అంశాలు, చిన్న చిన్న రిపేర్లు, మౌలిక వసతులుమొదలగు సమస్యలను వారివారి స్థాయిలోనే చర్చించి పరిష్కరించుకోవాలని సూచించారు. వచ్చే సమావేశంలోగా వైద్యులు, సిబ్బందికి చెల్లించాల్సిన నగదు ప్రోత్సాహకాలను వెంటనే వారికి చెల్లించాలని ఆదేశించారు. ఈ-హాస్పిటల్ విధానాన్ని మరింత మెరుగుపరచాలన్నారు. 24 గంటలు ల్యాబ్స్ పనిచేసేలా చూడాలన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం సమాచారం, అజెండా అంశాలను కమిటీ సభ్యులకు ముందుగా సమాచారం ఇవ్వాలని, వారి మెయిల్స్‌కు, రిజిష్టరు పోస్టుల ద్వారా ముందుగానే సమాచారం అందించాలన్నారు. కమిటీ సభ్యుల సూచనలకు ప్రాధాన్యత ఇవ్వాలని, వారిని సమన్వయం చేసుకుంటూ ఆసుపత్రి అభివృద్ధిలో వారిని భాగస్వామ్యం చేయాలన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆసుపత్రిలో రోగుల కోసం ఒక అన్యాక్యాంటీన్‌ను ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరగా, అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఎంఎన్‌వోలు, ఎఫ్‌ఎన్‌వోలను డిఎంఅండ్‌హెచ్‌వో ద్వారా డిప్యూటేషన్‌పై ఆసుపత్రికి కేటాయిస్తే విధులకు ఆటంకం ఉండదని, ఈమేరకు చర్యలు తీసుకోవాలని సభ్యులు కలెక్టర్‌ను కోరారు. ల్కెట్లు సక్రమంగా వెలగడం లేదని, శానిటేషన్ ఇంకా మెరుగుపడాల్సి వుందని సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. సభ్యులు సూచించిన అంశాలను పరిశీలించి సత్వరమే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో ఏసి సుబ్బారెడ్డి మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాజమన్నార్, డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సుజాత, డిసిహెచ్‌ఎస్ పరిమళ, వైద్యులు నరేంద్ర, మస్తాన్‌బాషా, గోవిందు, సుశీల్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# గంగ పట్టణంలో అరాచక దాడి



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట మండల పరిధిలోని గంగపట్నం గ్రామానికి చెందిన ఎస్కే కాజా రంతుల్లా అనే రైతు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుడు కథనం మేరకు నెలన్నర క్రితం చెట్టు పైనుండి పడి నడుముకి సర్జరీ చేయించుకుని బాధపడుతున్న నేను సోమవారం ఉదయం తమ పొలంలోని టెంకాయలను కోయించుకునేందుకు నేను మా తండ్రి మబ్బులు సాహెబ్, ఎస్‌డీ రఫీలు ఉండగా మా పొలం పక్కన ఉన్న లీజు రైతులు బొద్దుకూరు సుధీర్, బొద్దుకూరు సురేష్, కానుబోయిన వెంకటేశ్వర్లు అనే వ్యక్తులు తనపై గొంతు నులిమి విచక్షణారహితంగా దాడి చేశారని, తన తండ్రి పై కూడా దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. వారి వల్ల నాకు ప్రాణహాణి ఉందని రక్షణ కల్పించాలని దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ వారికి మీడియా ద్వారా విజ్ఞప్తి చేశారు.

# ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన ఎంపీ వేమిరెడ్డి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో మంగళవారం సాయంత్రం జరిగిన ఉగ్రవాద దాడిని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. పహల్‌గామ్‌లో ట్రెక్కింగ్‌కు వెల్లిన టూరిస్టులపై ఒక్కసారిగా కాల్పులు జరిపి చంపడం తనను తీవ్రంగా కలసివేసిందన్నారు. ఆర్మీ దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు ఇలా దాడులు చేయడం పిరికిపంద చర్య అని, ప్రభుత్వం దీన్ని తీవ్రంగా పరిగణిస్తుందన్నారు. తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతులకు నివాళి అర్పిస్తున్నామని, గాయపడినవారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థించారు.

# వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పిస్తూ వైద్య ఆరోగ్యశాఖ రూపొందించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. మంగళవారం ప్రభుత్వ వైద్యశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో కలెక్టర్, వైద్యులు ఈ పోస్టర్లను ఆవిష్కరించారు. దోమలు వృద్ధి చెందకుండా, నీటి నిల్వలు లేకుండా ప్రజలు ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని అవగాహన కల్పిస్తూ పోస్టర్లను రూపొందించారు. డిఎం అండ్‌హెచ్‌ఓ సుజాత, జిల్లా మలేరియా అధికారి హుస్సేనమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో

# వక్ఫ్ చట్ట సవరణ తక్షణమే విరమించుకోవాలని సదస్సు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని అపోలో హాస్పిటల్ ఎదురుగానున్న డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో వక్ఫ్ చట్ట సవరణ తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సదస్సుకు ముఖ్య వక్తలుగా మాజీ శాసనమండలి సభ్యులు కెఎస్ లక్ష్మణరావు, విరవు బాలసుబ్రమణ్యంలు హాజరయ్యి ప్రసంగించారు.

# హత్య కేసులో.. ఇద్దరు నిందితులు అరెస్ట్

**ఇప్పుడు దాకా ఓ లెక్క.. ఇక నుంచి మరో లెక్క ఉంటుంది పోలీస్‌ల తీరు : నగర డీఎస్పీ సింధుప్రియా వెల్లడి**




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఇటీవల నెల్లూరు నగరంలోని నవాబుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 16వ తేదీన జరిగిన హత్య కేసులో ఇద్దరు నిందితులు షేక్ సలీమ్, యమల నాగరాజును అరెస్టు చేశారు. మంగళవారం నగర డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మృతుడు సుల్తాన్ అనేక కేసుల్లో ఉన్నాడని ఇటీవల మద్యం కోసం సలీమ్, నాగరాజును బెదిరించడంతో వారు ఈ హత్యకు పూనుకున్నారని తెలిపారు. ఈ కేసులో ముద్దాయిలను షేక్ రహిమాన్, కె.శివయ్య సిబ్బంది సహాయంతో దర్యాప్తు జరిపి ఈనెల 22వ తేదీన అదుపులోకి తీసుకోవడం జరిగిందని చెప్పారు. మృతుడు షేక్ సుల్తాన్ నెల్లూరు పట్టణ జాకీర్ హుస్సేన్ నగర్‌లో నివాసం ఉంటున్నట్లు, మృతుడు ఇంతకముందు పలు క్రిమినల్ కేసుల్లో ముద్దాయిగా ఉండి జైలు జీవితం గడిపి వచ్చాడు. జాకీర్ హుస్సేన్ నగర్‌లో నివసిస్తున్న వారిని బెదిరించి మద్యం తాగేందకు డబ్బులు అడిగేవాడు. ఈ క్రమంలో ముద్దాయిలను కూడా పలుమార్లు బెదిరించి డబ్బులు తీసుకొన్నట్లు చెప్పారు. ఈనెల 16వ తేదీ మధ్యాహ్నం ఒకటవ ముద్దాయిని మృతుడు డబ్బులు ఇవ్వమని అడుగగా, ముద్దాయి లేవని చెప్పినందున మృతుడు నాకు డబ్బులు ఇవ్వకుండా నీవు ఏరకంగా బతుకుతావో చూస్తానని బెదిరించారు. దానికి భయపడిన ఒకటవ ముద్దాయి షైక్ సలీం, రెండవ ముద్దాయితో చెప్పి అతని సహకారంతో మృతుడు తమను చంపుటకు వస్తే ఇద్దరూ కలిసి మృతుడిని హతమార్చాలని అనుకొని, అదేరోజు రాత్రి సుమారు 8 గంటల సమయంలో ముద్దాయిలు పెన్నానది ఒడ్డున ఉండగా, ఆ సమయంలో మృతుడు వారి వద్దకు వెళ్లి వారిని బెదిరించగా ముద్దయిలిద్దరూ కలసి తమ పథకంలో భాగంగా మృతుడిని కర్రలతో తలపై కొట్టి చంపి పారిపోయినట్లు నేరాన్ని అంగీకరించారు.

ఈ ముద్దాయిలను అరెస్టు చేసి, హత్య చేసేందుకు ఉపయోగించిన కర్ర స్వాధీనపరుచు కుని, ముద్దాయిలను రిమాండుకు పంపుతున్నట్లు చెప్పారు. నెల్లూరు నగరంలో ఇప్పుడు దాకా పోలీసులు తీరు ఒక రకమని, ఇక నుంచి పోలీస్ అంటే ఏమిటో ఆకతాయిలకు చూపిస్తామని హెచ్చరించారు. చట్టాన్ని ఉల్లంఘిం చిన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సమావేశంలో నవాబుపేట ఇన్‌చార్జి సీఐ కె.సాంబశివరావు, ఎస్సైలు షేక్ రహిమాన్, కె.శివయ్య, వారి సిబ్బంది, బీవీ నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలలో పిల్లలకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** అంగన్వాడీలలో పిల్లలకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం సక్రమంగా అందించి పిల్లల ఎదుగుదలకు తోడ్పడాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ ఐసిడిఎస్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సిడిపిఓలు, సూపర్వైజర్లుతో అంగన్వాడిలో అమలవుతున్న అంశాలపై చర్చించారు. సమావేశంలో కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ.. అంగన్వాడీలకు వచ్చే పిల్లలకు ఎదుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతినెలా ప్రతి కేంద్రంలో పిల్లల ఎత్తు బరువు సక్రమంగా చూసి రికార్డులలో నమోదు చేయాలన్నారు. ప్రత్యేకంగా బరువు తక్కువగా ఉన్న వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని, సూపర్వైజర్లు, సిడిపిఓలు తరచుగా తనిఖీలు చేయాలని, డేటా నమోదు సక్రమంగా జరుగుతుందో లేదో పరిశీలించాలని సూచించారు. పిల్లలకిచ్చిన ప్లేయింగ్ కిట్స్ సక్రమంగా వినియోగపడుతున్నది లేనిది ఆరా తీశారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్ధాలను వివరిస్తూ.. ఎస్సీ, ఎస్టీ ఆవాసాల్లో అవగాహన కల్పించాలన్నారు. 18 సంవత్సరాలలోపు వివాహం జరిగి గర్భం దాలిస్తే వచ్చే అవరోధాలను వివరించాలన్నారు. ఖాళీగా ఉన్న అంగన్వాడి వర్కర్లు త్వరగా భర్తీ చేయాలన్నారు. అంగన్వాడీలలో టాయిలెట్స్, తాగునీటి వనరులు, వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ డ్వామా, ఆర్డబ్ల్యూయస్ అధికారుల సమన్వయంతో త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. సమావేశంలో ఐసిడీఎస్ పీడీ సువర్ణ, ఏపీడీలు, సీడీపీఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## మామిడి కాయలు, పండ్లకు బహిరంగ వేలం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు సెంట్రల్ జైలు ఆవరణలో ఉన్న మామిడి చెట్లకు సంబంధించిన మామిడి కాయలు, పండ్లను బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ ఓ ప్రకటనలో తెలిపారు. సెంట్రల్ జైలు ఆవరణలో గల 104 మామిడి చెట్లకు సంబంధించిన మామిడిని ఈనెల 25వ తేదీ ఉదయం 11 గంటలకు బహిరంగంగా వేలం వేయనున్నట్లు ఆయన చెప్పారు. ఆసక్తి గలవారు ఈనెల 25వ తేదీ ఉదయం 10 గంటల్లోగా రూ.10 వేలు ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చు. వేలంలో గెలుపొందిన వారు వెంటనే మొత్తం పైకం చెల్లించి సంబంధిత మామిడి తోటను స్వాధీనం చేసుకోవచ్చు. వేలంలో గెలుపొందని వారికి వారి ధరావతు సొమ్ము వేలం ముగిసిన వెంటనే తిరిగి చెల్లిస్తామని, పూర్తి వివరాలకు నెల్లూరు వైయస్సార్ నగర్ సమీపంలోని కేంద్ర కారాకారంలో సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

# సంపూర్ణ అక్షరాస్యతతో..సామాజిక మార్పు సాధ్యం



(మొదటి పేజీ తరువాయి)

2,500 విద్యా వాలింటీర్లు భాగస్వాములు అవుతున్నారన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు చొరవ తీసుకొని నిరక్షరాస్యులైన వయోజనులకు విద్య యొక్క ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని కోరారు. ప్రస్తుత పరిస్థితులలో ప్రతి ఒక్కరు చదువుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చదువుకుంటే సామాజిక విషయాలపై అవగాహన పెరిగి ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవచ్చని సూచించారు. ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అన్నట్టు ప్రతి మహిళ విద్యనభ్యసించేందుకు కొంచెం సమయం కేటాయించాలని కోరారు. సంపూర్ణ అక్షరాస్యతే లక్ష్యంగా తలపెట్టిన వయోజన విద్యా కేంద్రాల నిర్వహణకు సంబంధించి ఏ అవసరమొచ్చినా సహాయం చేసేందుకు వీపీఆర్ ఫౌండేషన్ సిద్ధంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సబ్సిడీపై రైతులకు పురుగు మందులు పిచికారి చేసే స్ప్రేయర్లు, ఇతర వ్యవసాయ పనిముట్లు అందజేశారు. కార్యక్రమంలో వయోజన విద్య జిల్లా డీప్యూటి డైరక్టర్ అహమద్ ఆజాద్, ఐసీడీఎస్ పీడీ సువర్ణ కుమారి, డ్వామా పీడీ గంగాభవాని, జిల్లా విద్యా శాఖాధికారి బాలాజీరావు, జెడ్పీ సీఈఓ విద్యారమలతోపాటు నాయకులు పాల్గొన్నారు.

## ఇందుపూర్ అచ్యుత్ రెడ్డిని ఘనంగా సత్కరించిన టీడీపీ నేతలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వేదగిరి నరసింహస్వామి దేవస్థానం ఫెస్టివల్ కమిటీ చైర్మన్‌గా పొట్టేపాలెం గ్రామానికి చెందిన ఇందుపూరు అచ్యుత్ రెడ్డిని నియమించడంతో ఆయనను మంగళవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, నెల్లూరు రూరల్ పొలిటికల్ మేనేజర్ జలదంకి సుధాకర్, పామూరు సుధాకర్ రెడ్డి, నూకరాజు మదన్ కుమార్ రెడ్డి, కాకుపల్లి శివ తదితరులు మర్యాదపూర్వకంగా సత్కరించారు.

## పోప్ ఫ్రాన్సిస్ మృతి పట్ల ఎంపీ వేమిరెడ్డి సంతాపం

(మొదటి పేజీ తరువాయి)

కలిగించిందన్నారు. కేవలం మతపర మైన నాయకుడిగా మాత్రమే కాకుండా, ఆయన నిజమైన మానవతావాది అని, ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది హృదయాల్లో కరుణ, వినయం, ఆధ్యాత్మికధైర్యానికి ప్రతీకగా నిలిచిపోతారని పేర్కొన్నారు.

## మెట్టు రామచంద్ర ప్రసాద్ మృతి
## సాహితీ లోకానికి తీరని లోటు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రముఖ కవి, సాహితీవేత్త, విశ్రాంత తెలుగు ఉపన్యాసకులు (వీఆర్ కళాశాల, నెల్లూరు), పద్య కళాపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు మెట్టు రామచంద్రప్రసాద్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ మెరుగైన వైద్యం కోసం చెన్నైలోని ఓ ప్రముఖ వైద్యశాలలో చికిత్స పొందుతూ తీవ్ర అనారోగ్యంతో మృతి చెందారు. కళాకారులకు, సాహితీ వేత్తలకు ఇతోధికంగా సహాయ సహకారాలు అందించిన స్నేహ శీలి, మృదు స్వభావి, ఏ భేషజాలు లేని మహోన్నత వ్యక్తి మెట్టు రామచంద్ర ప్రసాద్ అని, వారి అకాల మృతికి చింతిస్తూ వారి మరణం సాహితీ లోకానికి తీరని లోటని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని సహానుభూతిని శ్రీశ్రీ కళావేదిక నెల్లూరు జిల్లా అధ్యక్షులు గుండాల నరేంద్రబాబు, ఉపాధ్యక్షులు ఆరుమూళ్ళ మాల్యాద్రి, ఐలావజ్జుల అనురాధ రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి, దువ్వూరు సుమలత, మహిళా కార్యదర్శి కామంచి శారద, కార్యవర్గ సభ్యులు పద్మారత్నం, బైనా వెంకటేశ్వర్లు తెలియజేశారు.

## అసాంఘిక కార్యకలపాలకు అడ్డుకట్టే లక్ష్యం



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్టే లక్ష్యంగా జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాలతో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సౌజన్య సూచనల మేరకు టౌన్ డీఎస్పీ సింధుప్రియ ఆధ్వర్యంలో త్రీటౌన్ సీఐ, ఫోర్త్ టౌన్ సీఐ, సిబ్బంది, స్పెషల్ పార్టీలతో కలిసి సుమారు 90 మందితో టౌన్ పరిధిలోని టిడ్కో హౌసెస్‌లో పోలీసులు కార్డన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. సామాన్య ప్రజలలో ధైర్యం నింపుతూ పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంచటానికి నెల్లూరు టౌన్ పరిధిలోని భగత్‌సింగ్ కాలనీలో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. సుమారు 100 ఇళ్ళు తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని 54 బైకులు, 4 ఆటోలు, 2 కార్లు స్వాధీనం, వేలిముద్రల సేకరణ ద్వారా నలుగురు పాత నేరస్థులు గుర్తించారు. పోలీసు శాఖ నిర్వహించే కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమానికి ప్రజలు వంతు సహకారాన్ని అందించాలని పోలీసు అధికారులు కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, దొంగతనాల నివారణ, శాంతిభద్రతలను పరిరక్షణ, అసాంఘీక శక్తుల ఏరివేతే లక్ష్యమన్నారు. చట్టవ్యతిరేక చర్యలు, అసాంఘిక కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తులకు సంబంధించిన ఏదైనా సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112/100కు తెలియజేయాలని కోరారు.

# వీఎస్‌యూలో అనుబంధ కళాశాలల కరస్పాండెంట్స్, ప్రిన్సిపాల్‌లతో సమీక్ష



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో (సీడీసీ) విభాగం ఆధ్వర్యంలో అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమావేశంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఆర్.మధుమతి, డీన్ సీడీసీ డాక్టర్ ఎం.హుస్సేనయ్య పాల్గొన్నారు. అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్‌లు, విద్య ప్రమాణాల మెరుగుదల, విద్యార్థుల ప్రగతి, పరీక్షల నిర్వహణ, అధ్యాపకుల శిక్షణ వంటి అంశాలపై విశ్లేషణాత్మకంగా చర్చించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. అనుబంధ కళాశాలలు విశ్వవిద్యాలయ ప్రతిష్ఠకు మద్దతుగా ఉండే విధంగా నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత కలిగి ఉన్నాయి. ప్రతి కళాశాలలో విద్యా ప్రమాణాలను పటిష్టంగా అమలు చేయాలని, పాఠ్యపద్ధతులనూ సాంకేతికంగా నవీకరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలాగే, విద్యార్థుల ఉపాధి అవకాశాల మెరుగుదల, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, పరిశోధనా అభిరుచి పెంపు వంటి అంశాలపైనా ఉపకులపతి ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ సమావేశం ద్వారా విశ్వవిద్యాలయం, అనుబంధ కళాశాలల మధ్య సమన్వయాన్ని బలపరిచే దిశగా నిర్ణయాలు తీసుకోవడంతో పాటు, భవిష్యత్‌లో విద్యా ప్రమాణాల పెంపు కోసం కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత మాట్లాడుతూ.. "అనుబంధ కళాశాలల పరిపాలనలో పారదర్శకత, సమర్థత కీలకం. కాలక్రమేణా విద్యా విధానాల్లో వచ్చిన మార్పులకు అనుగుణంగా కళాశాలలు అభివృద్ధి చేసుకోవాలి. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో, పాఠ్యాంశాల అమలు, అధ్యాపకుల పాత్ర, మౌలిక సదుపాయాల వినియోగంపై కఠినంగా నిఘా పెట్టాల్సిన అవసరం ఉందని వివరించారు. కళాశాలల నిర్వహణలో ఆచరణాత్మక చర్యలు తీసుకోవడానికి విశ్వవిద్యాలయం అన్ని విధాలా సహకారం అందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. మానవ వనరుల అభివృద్ధికి సంబంధించిన సూచనలు, నిబంధనలు, విధానాలపై స్పష్టమైన మార్గదర్శకాలను ఇవ్వడానికి విశ్వవిద్యాలయం సిద్ధంగా ఉందని తెలిపారు. పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఆర్.మధుమతి మాట్లాడుతూ.. "పరీక్షల నిర్వహణలో విశ్వసనీయత, పారదర్శకత అత్యంత కీలకం. అనుబంధ కళాశాలలు పరీక్షల షెడ్యూల్, ఇంటర్నల్ పరీక్షల నిర్వహణ, ఫలితాల సమయానుసార విడుదల వంటి అంశాల్లో నిర్దిష్ట మార్గదర్శకాలను పాటించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అలాగే, విద్యార్థుల అర్హత, హాజరు శాతం, ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ వంటి అంశాలలో ఎలాంటి జాప్యం లేకుండా నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలన్నారు. "విద్యార్థుల భవిష్యత్తు పరీక్షల పద్ధతులపై ఆధారపడి ఉంటుంది కనుక, ప్రతి కళాశాల ఈ ప్రక్రియను అత్యంత ప్రాముఖ్యతతో స్వీకరించాలి" హితవు పలికారు. డాక్టర్ ఎం.హుస్సేనయ్య డీన్ (సీడీసీ) మాట్లాడుతూ.. "అనుబంధ కళాశాలల పనితీరును నిరంతరం పర్యవేక్షించడమే మా ప్రధాన బాధ్యత. ప్రతి కళాశాల నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ, అధ్యాపకుల అర్హత, మౌలిక వసతులు, విద్యార్థుల శిక్షణా కార్యక్రమాలు వంటి అంశాల్లో నిర్దిష్ట ప్రమాణాలను అనుసరించాలి" అని పేర్కొన్నారు. అలాగే, మౌలిక వసతులు, అధ్యాపకుల విద్యార్హతలు, తరగతి గదుల వినియోగం తదితర అంశాల్లో నిబంధనలకు అనుగుణంగా ఉండలిని అని తెలిపారు. అనంతరం అనుబంధ కళాశాలల ప్రిన్సిపల్స్ మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయ అభివృద్ధిలో భాగస్వాములమవుతామని విశ్వవిద్యాలయానికి అవసరమైన అన్ని విధాల సహకారాన్ని అందిస్తామని తెలిపారు. అనంతరం అనుబంధ కళాశాలల కరస్పాండెంట్స్ ప్రిన్సిపాల్స్ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావుని పూలబొకే ఇచ్చి శాల్వాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వీఎస్‌యూ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.హనుమారెడ్డి, డాక్టర్ ఉదయ శంకర్ అల్లం, సహాయక రిజిస్ట్రార్ డాక్టర్ జి.సుజయ్ కుమార్, అనుబంధ కళాశాలల కరస్పాండెంట్స్ ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# కామ్రేడ్ అమరవీరుల వర్ధంతి సభలు

## సీపీఐ(ఎంఎల్)పార్టీ 56వ ఆవిర్భావ దినోత్సవం



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని అఖిల భారత రైతుకుల సంఘం సీపీఐ (ఎంఎల్) జిల్లా కార్యదర్శి డీపీ పోలయ్య అధ్యక్షతన కామ్రేడ్ లెనిన్ 155 జయంతిని పురస్కరించుకుని సీపీఐ పార్టీ 56వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం స్థానిక సైదాపురంలోని సీపీఐ న్యూడెమోక్రసీ జిల్లా పార్టీ కార్యాలయం నందు లెనిన్ 155వ జయంతి సందర్భంగా నివాళులర్పించారు. ముందుగా లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీపీఐ (ఎంఎల్) పార్టీ 56 ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డీపీ పోలయ్య జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) జిల్లా కమిటీ సభ్యులు కె.రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డీపీ పోలయ్య మాట్లాడుతూ.. కామ్రేడ్ లెనిన్ జయంతిని వేడుకలను అందరూ చెయ్యాలని, 155 సంవత్సరాల క్రితం, 1870, ఏప్రిల్ 22న రష్యాలోని సింబిర్స్కో లెనిన్ జన్మించారని తెలిపారు. ఎన్ని తరాలు మారినా, మరెన్ని వక్ర భాష్యాలు, సిద్ధాంతాలు ఉద్భవించినా ప్రపంచగమనాన్ని మార్చిన వ్యక్తులను ఎవ్వరూ విస్మరించలేరన్నారు. మానవజాతి మనుగడ కొనసాగినంత వరకూ, దోపిడీ, పీడనలు తొలగిపోయి, ఎటువంటి వివక్షకూ తావులేని సమసమాజం ఆవిష్కృతం అయ్యేవరకు లెనిన్ అనే మూడక్షరాలు యావత్ సమాజాన్ని ప్రభావితం చేస్తూనే ఉంటాయి అన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను పథకాల పేరుతో మభ్యపెడుతున్నాయని అన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలను, గిరిజనులను అడవి నుండి గెంటి వేయడం దారుణమని తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని విస్మరించి, మనువాదా భావజాలాన్ని చాప కింద నీరులా అమలు చేయడానికి కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. దున్నేవానికే భూమి దక్కాలని నూతన ప్రజాస్వామిక విప్లవం వర్ధిల్లాలని లెనిన్ జయంతి రోజున సీపీఐ (ఎం.ఎల్) పార్టీ 56 ఆవిర్భావ ధీనోత్సవాన్ని నిర్వహించినట్లు తెలిపారు. మార్క్సిజం లెనినిజం మావో ఆలోచన వెలుగులో పని చెయ్యాలన్నారు. ఆధునిక సరికొత్త రివిజినిజానికి వ్యతిరేకంగా పోరాడాలని, పార్టీ శ్రేణులకు, ముఖ్య నాయకత్వానికి, కేడర్కు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమైఖ్య జిల్లా అధ్యక్షులు కె.రమేష్, ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు బి.మమత, ఎ.నాగమణి, ఎం.వెంకరమణమ్మ, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు, పి.కోటయ్య, పి.శ్రీను, ఎ.హరిబాబు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీఓ సమావేశం



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ సమావేశం ఏర్పాటు చేసి వారికి కొన్ని సూచనలు జారీ చేశారు. ప్రతి ఒక్కరు కూడా విధి నిర్వహణలో ప్రతి సచివాలయ సిబ్బంది ఉదయం 10:20 గంటల్లోగా హాజరు నమోదు చేయాలని, అదేవిధంగా సాయంత్రం డ్యూటీ దిగి వెళ్లే సమయంలో తప్పనిసరిగా అటెండెన్స్ నమోదు చేయాలని తెలిపారు. అదేవిధంగా మిత్ర సర్వేల్లో కొంచెం వెనకబడి ఉన్నామని మరింత ప్రోగ్రెస్ తీసుకురావాలని తెలియజేశారు. వెల్ఫేర్ అసిస్టెంట్లు స్కూల్ ఇన్ఫెక్షన్స్ టాయిలెట్ విజిట్లు నిర్ణిత సమయంలో పూర్తి చేయాలని తెలిపారు అదేవిధంగా చిల్డ్రన్స్ ఆధార్ భర్త సర్టిఫికెట్లు వీలైనంత త్వరగా పూర్తి చేయాలి అని సూచించారు. అదేవిధంగా ఈ-సర్వీస్ మొత్తం 45026/- రూపాయలు ఉన్నదని వెంటనే చలానాలు కట్టాలని ఆదేశించారు. 24వ తేదీన నేషనల్ పంచాయతీ రాజ్ డే సందర్భంగా స్పెషల్ గ్రామ సభలో నిర్వహించాలని, పంచాయతీ సెక్రటరీ అందరూ అన్ని రకాలుగా సచివాలయ సిబ్బందిని మానిటర్ చేసి అన్ని సర్వేలలో మంచి ప్రోగ్రెస్ తీసుకొని రావాలని ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ తెలియజేశారు.

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాల ఆవాస ప్రాంతాల పరిధిలోని బడి ఈడు పిల్లలను ప్రధానోపాధ్యాయులు గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఎంఈఓ-2 తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆయన మంగళవారం మండల పరిధిలోని గంగిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో తనిఖీ చేశారు. సందర్భంగా అధికారులను పరిశీలించారు. విద్యార్థులు తరగతులు ప్రమోట్‌ను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులకు తిధి భోజనం అందించిన హెచ్ఎం జ్యోతిని అభినందించారు. పాఠశాలకు ప్రహరీ లేని అంశాన్ని గుర్తించి ఎన్ని మీటర్ల మీద పలహరి కావాలో కొలతలు వేయించి తెలపాలని హెచ్ఎంకి సూచించారు. ఈ కార్యక్రమంలో సిఆర్ఎంటి ఇనాయాతుళ్ళ తదితరులు పాల్గొన్నారు.

## కాకుపల్లిలో రైతు సేవ కేంద్రం పరిశీలన




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నియోజకవర్గ పరిధి మండల వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకు నెల్లూరు వారు కాకుపల్లి రైతు సేవ కేంద్రాన్ని సందర్శించి భూసార పరీక్షలు, ప్రత్యామ్నాయ పంటల గురించి రైతులకు వివరించి భూసార పరీక్షలకు మట్టి సేకరణ గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది. తర్వాత రైతులతో కలిసి మట్టి నమూనాలను సేకరించారు. ప్రతి రైతు తన పొలములోని మట్టిని ఇచ్చి అందులో ఏఏ పోషక లోపాలు ఉంటాయో తెలుసుకుని తదనగుణంగా ఎరువులు వాడుకోవాలని రైతులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అభిలాష్, రైతులు శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గృహనిర్బంధంలో సర్పంచ్ మల్లికార్జున కుటుంబం



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** తోటపల్లి గూడూరు మండలం చింతోపు గ్రామంలో గత ఐదు రోజులుగా స్థానిక సర్పంచ్ లేబూరు మల్లికార్జున్ ఇంటి వద్ద ఇందుకూరుపేట మండలం కొత్తూరుకు చెందిన ప్రస్తుతం నెల్లూరు మూలాపేటలో కాపురముంటున్న గండవరం సంధ్య ఆమె భర్త అనిల్‌తో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ.. తమ ఇంటిని 60లక్షలు తాకట్టు పెట్టి మల్లికార్జున అప్పుగా తీసుకున్నారని, 10 సంవత్సరాలు గడిచినా తీసుకున్న అప్పు చెల్లించకపోవడంతో తాకట్టు పెట్టిన ఇల్లు వేలంపాటకు వచ్చిందన్నారు. తమ అప్పు చెల్లించని పక్షంలో ఆత్మహత్యే శరణ్యమన్నారు. ఈవిషయమై ఇంట్లో ఉన్న మల్లికార్జున్ కుటుంబ సభ్యులు మీడియాతో మాట్లాడారు. ఇంట్లో మగవాళ్ళు ఎవరు లేరని తమ ఇంటి వద్ద ఆందోళన చేస్తుండడంతో తాము బయటకు రాలేక పోతున్నామని తెలిపారు. చిన్న పిల్లలు వృద్దురాలు ఇంట్లో ఉన్నారని గర్భిణీ అయిన కోడలు కనీసంతో వైద్యశాలకు పోవాలన్నా ఇతర పనులు చేసుకోవాలన్నా ఇబ్బందిగా ఉన్నట్లు తెలిపారు. ఆందోళన చేస్తున్నవారు తాము బయటకు వస్తే బూతులు తిడుతున్నారని కన్నీళ్ళ పర్యంతమయ్యారు. ఈవిషయమై మీడియా ప్రతినిధులు తోటపల్లి గూడూరు పోలీస్ స్టేషన్కు వచ్చిన రూరల్ డీఎస్పీ శ్రీనివాసరావు దృష్టికి తీసుకురాగా ఆయన స్పందించారు. బాధితులు న్యాయపరంగా తమ సమస్యను పరిష్కరించుకోవాలని ఇంటి వద్ద ఆందోళన చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ విషయమై పూర్తి విచారణ చేయాలని ఎస్ఐ వీరేంద్రబాబును ఆదేశించారు.

# ఉపాధిహామీ కూలీలకు ప్రమాద బీమా సౌకర్యం



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు ఉపాధిహామీ సిబ్బందికి ఇటీవల మొగల్తూరు రోడ్డు ప్రమాదంలో ఉపాధి హామీ కూలీలు ప్రమాదంలో మరణించడం జరిగింది. అయితే వారికి ఎటువంటి ఇన్సూరెన్స్‌లో లేనందున వారి కుటుంబానికి ఆర్థిక సాయం పొందలేక పోవడాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గమనించి ఉపాధి చేసుకునే కూలీలకు ప్రమాదవశాత్తు మరణించినట్లయితే వారి కుటుంబానికి భరోసా కల్పించాలన్న ఉద్దేశంతో ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కింద ఒక వ్యక్తికి రూ.20 రూపాయలు చొప్పున చెల్లిస్తే రెండు లక్షల రూపాయలు ప్రమాద బీమా వస్తుందని రాష్ట్రీయ స్వస్థ బీమా యోజన కింద 450 రూపాయలు చెల్లిస్తే పలు రకాల ప్రమాదాలకు భీమ వస్తుందని ఫీల్డ్ అసిస్టెంట్లకు తెలియజేసి అందరూ వేతనం దారులకు సంబంధించిన ఫారాలు బ్యాంకులకు అందజేసి వారికి ఆర్థిక భరోసా కల్పించాలని మండల ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్ ఇదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళుతున్న జడ్జిని సత్కరించిన మాజీ ఏజీపీ పొట్లూరి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి సీనియర్ సివిల్ జడ్జిగా పనిచేయుచున్న శోభ ఇటీవల సాధారణ బదిలీలు కందుకూరు కోర్టుకి బదిలీ అయ్యారు. మంగళవారం కోర్టు ఆవరణంలో మాజీ ఏజీపీ సీనియర్ న్యాయవాది పొట్లూరు శ్రీనివాసులు, కొంతమంది న్యాయవాదుల కలసి సీనియర్ సివిల్ జడ్జిని ఘనంగా సన్మానించి సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం సీనియర్ న్యాయవాది పొట్లూరి మాట్లాడుతూ.. జడ్జిగా పనిచేసిన మూడు సంవత్సరాల కాలంలో ఎక్కడ ఎవరితో వివాదాలు లేకుండా అనేకమైన క్లిష్టమైన, సంచలమైన కేసులు పరిష్కరించి న్యాయం తీర్చిన ఘనత జడ్జిదే అని తెలిపారు. అంతేకాకుండా న్యాయ సేవాధికార చైర్మన్ కూడా వ్యవహరించి అనేకమంది పేదలకు ఉచిత న్యాయాన్ని అందించిన ఘనత కూడా వారిదేనని వారు తెలిపారు. అనేకమైన క్లిష్టమైన కేసులను కూడా చాలా సున్నితంగా పరిష్కరించారు.అని వారు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం న్యాయమూర్తి శోభ మాట్లాడుతూ.. కావలి పట్టణంలో ఉద్యోగం మూడు సంవత్సరాలు ఎంతో నమ్మకంతో నిజాయితీతో పని చేసినట్లు ఈ విధంగా చేయడానికి కావలి న్యాయవాదులు ఎంతో సహకరించారని, ఎక్కడ కూడా అవాంతరాలు, అడ్డంకులు లేకుండా సాఫీగా సాగి పోయినందుకు కూడా వారికి కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

# వెంకట శేషారెడ్డి పార్థివదేహానికి నివాళి : ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని 14వ డివిజన్ ఏసీ నగర్‌లో వైఎస్ఆర్సిపి నాయకులు ప్రసాద్ రెడ్డి తండ్రి కరాది వెంకట శేషారెడ్డి మరణించడంతో వారి పార్థివ దేహానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరాది వెంకట శేషారెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని చంద్రశేఖర్ రెడ్డి భగవంతుని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ఆకాంక్షించారు. అక్కడకు విచ్చేసిన స్థానిక వైసిపి నేతలను కలిసుకొని మాట్లాడారు.

## ప్రత్యామ్నయ పంటలపై రైతులకు అవగాహన



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని చాగనం, మర్లపూడి పంచాయతీ పరిధిలో ఉన్న రైతులకు ప్రత్యామ్నాయ పంటల మీద రైతులకి అవగాహన కల్పించడం జరిగింది. అయితే వరి వేసిన తర్వాత అక్కడ ఉన్న తేమతో సమ్మర్ పల్సస్ పంటలు రైతులు వేసుకోవచ్చు అని జొన్న, నువ్వులు, వంటి ప్రత్యామ్నాయ పంటలు కూడా రైతులు వేసుకున్నట్లయితే పొలాలను ఖాళీగా ఉంచకుండా వ్యవసాయం చేయవచ్చని రైతులకు తెలియజేశారు. అలాగె ప్రతి రైతు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేసుకోవాలని రైతులకు భూమిపై ప్రత్యామ్నాయ పంటల పైన రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి హైమావతి తెలిపారు

## గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్ర ప్రారంభం




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మంగళవారం కార్యాలయ ఆవరణంలో సర్పంచ్ పావులూరి సామ్రాజ్యం వార్డు సభ్యులతో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వేసవిని దృష్టిలో ఉంచుకొని రోజు రోజుకు పెరుగుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని కార్యాలయ వాసులకు పట్టణవాసులకు పాదాచార్యులు వాహన చోధకులు దాహార్తిని తెర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఒక్కరూ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముత్తూజా హుస్సేన్, డిప్యూటీ ఎంపీడీవో కరీముల్లా, ఎంపీటీసీ జి.తిరుపతి, జనవిజ్ఞాన వేదిక నాయకుల దస్తగిరి, అహ్మద్, నాయకులు గడియాల్చి ఎస్.దాని రియాజ్ షేక్ ఎస్ దాని ఉప్పుటూరు హరి జేబీబుల్లా తదితరులు పాల్గొన్నారు.

## పోషణ్ పక్వాడ కార్యక్రమాలు విజయవంతం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన పోషణ్ పక్వాడ కార్యక్రమం విజయవంతమైంది. కార్యక్రమాల్లో భాగంగా సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, ఫీల్డ్ ఆఫీస్, నెల్లూరు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్, నెల్లూరు వారి సంయుక్త ఆధ్వర్యంలో జెండా వీధిలోని పిఎన్ఎం హై స్కూల్ నందు పోషణ్ పక్వాడపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ కే.లక్ష్మీదేవి మాట్లాడుతూ.. పౌష్టికాహారాన్ని అందించడంలో అంగన్వాడీ కేంద్రాలు ప్రత్యేక భూమికను పోషిస్తున్నాయని, అందులో భాగంగానే గర్భిణీ స్త్రీలు బాలింతలు, శిశువులకు సంప్రదాయ, సాంకేతికతను జోడించి పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. అదేవిధంగా క్షేత్ర ప్రచార సహాయకులు పి.హరికృష్ణ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పీఎం పోషణ్, పోషణ్ అభియాన్, పీఎంజీకేఏవై వంటి పథకాల ద్వారా ప్రజలకు పౌష్టికాహారాన్ని అందిస్తూ ఆరోగ్యవంతమైన భారతదేశాన్ని సాధించాలనే సంకల్పంతో వికసిత్ భారత్ సంకల్పం వైపు అడుగులు వేస్తుందని తెలియజేశారు. అలాగే పోషణ పక్వాడాలో భాగంగా పౌష్టికాహారం పైన భారత ప్రభుత్వంచే గుర్తింపు పొందిన కళాకారులతో కళాజాత ప్రదర్శనలు, పౌష్టికాహార ప్రదర్శన, గర్భిణులకు సీమంతాలు, పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు, హెల్త్ వర్కర్స్, మహిళలు పాల్గొన్నారు.

# పారిశుధ్ద్య పనులను పరిశీలిస్తున్న ఆరోగ్య అధికారి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య పారిశుధ్ద్య పనుల పర్యవేక్షణలో భాగంగా మంగళవారం స్థానిక 38వ డివిజన్ మద్రాస్ బస్టాండ్ కూరగాయల మార్కెట్ ఏసీ బస్ స్టాప్ వద్ద నైట్ శానిటేషన్ మస్టర్‌కు హాజరై పారిశుధ్ద్య పనులను పర్యవేక్షించారు. అదేవిధంగా ఉదయం 16వ డివిజన్ గుర్రాల మడుగు సంఘం, ఆదిత్య నగర్‌లలో పర్యటించి ఖాళీ స్థలాల్లో వేసి ఉన్న చెట్ల కొమ్మలు, ఇతర వ్యర్థాలను గమనించి వెంటనే తీసివేయాల్సిందిగా సూచించారు. డివిజన్ పరిధిలోని కొన్ని ప్రాంతాలలో డ్రైను కాలువలలో ఎండిపోయిన ఆకులు చేరడం వల్ల అక్కడ దోమల లార్వా ఉత్పత్తిని గమనించి వెంటనే డీసిల్టేషన్ చేయించి స్ప్రేయింగ్ చేయించారు. డివిజన్‌కు సంబంధించిన సెక్రటరీ, మేస్త్రిలు ప్రతి రోజు ఫీల్డ్‌లో తిరిగి డ్రైను కాలువలలో ప్రవాహాన్ని పర్యవేక్షించాలని, ఎక్కడైతే సిల్ట్ చేరి ప్రవాహం లేకుండా ఉన్న ప్రాంతాల్లో డీసిల్టేషన్, స్ప్రేయింగ్ చేయించి రికార్డు మైంటైన్ చేయవలసిందిగా సూచించారు. నిర్దేశించిన ప్రమాణాలు, సూచనలను పాటించకుండా ప్రజారోగ్యానికి విఘాతం కలిగిస్తే సంబంధిత సిబ్బంది, కార్యదర్శులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆరోగ్య శాఖాధికారి హెచ్చరించారు.

# ప్రభుత్వ లేఔట్‌లో చిల్ల చెట్లను కొట్టుకొని అమ్ముకుంటున్న వైనం



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలంలోని రామవరప్పాడు గ్రామంలో గత ప్రభుత్వం ఏర్పాటుచేసిన జగనన్న లేఅవుట్‌లో ఇటీవల గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు అండదండలతో కొందరు లేఔట్‌లోని రాళ్లను సైతం తొలగించి అక్కడ ఉన్న చిల్ల చెట్లను నరుక్కొని అమ్ముకున్న వైనం వెలుగులోకి వచ్చింది. గ్రామంలో సర్వేనెంబర్ 776/2 సర్వే నంబర్‌లో 2.3 ఎకరాల విస్తీర్ణంలో గత వైసిపి ప్రభుత్వం ప్రభుత్వ లేఔట్లను ఏర్పాటు చేసింది. దానికి సంబంధించి లేఔట్‌లో లబ్ధిదారులకు హక్కు పత్రాలను అందజేసి ఉన్నారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన అనంతరం ఆ లేఅవుట్‌కు సంబంధించి ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదు దీంతో

## లేఅవుట్లో వేసిన శిల ఫలకంతోపాటు రాళ్ల తొలగింపు

లేఔట్లు విపరీతంగా చిల్ల చెట్లు పెరిగాయి. ఈ లేఔట్‌లో గత నాలుగు రోజుల నుండి గ్రామానికి చెందిన కొందరు లేఔట్ రాళ్లను తొలగించి అక్కడ ఉన్న చిల్ల చెట్లను సైతం పెకలించి అమ్ముకున్నట్లు వెలుగులోకి వచ్చింది. పేదలకు పంచిన నివేసన స్థలాలను సైతం అర్హులకు ఇచ్చిన వారికి కాకుండా చేసేందుకు గ్రామానికి చెందిన టిడిపికి చెందిన ఒక నాయకుడు అండదండలతో లేఔట్ ను ధ్వంసం జరిగింది. ఈ లేఔట్ పూర్తి విస్తీర్ణం 2.3 ఎకరాలు ఉండడంతో గ్రామానికి చెందిన టిడిపి నాయకుడికి దీని ఆక్రమించుకునే ఉద్దేశం కలగడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తుంది. జలదంకి మండల అధికారులతో పాటు హౌసింగ్, జిల్లా అధికారులు స్పందించి లేఔట్ ఎందుకు ధ్వంసం చేశారు. తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.

## పోషకాహార పక్షోత్సవాల ముగింపు కార్యక్రమం



**వింజమూరు/కలిగిరి, మేజర్‌న్యూస్ :** కలిగిరి మండలం బట్టు వారి పాలెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్ర పరిధిలో పోషకాహార పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా పోషణ్ పక్వాడ్ ముగింపు కార్యక్రమాన్ని జరిపించారు. ఈ కార్యక్రమం స్థానిక అంగన్వాడీ కార్యకర్త వి.పద్మ, బి.నాగేశ్వరి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లబ్ధిదారుల మాడ్యూల్లో కుటుంబాల నమోదు చేసుకోవడానికి మార్గ నిర్దేశం చేయడానికి ప్రత్యేక గృహ సందర్శనాలు విహెచ్ఎస్ఎన్‌డి సమయంలో లబ్ధిదారుల నమోదు కార్యక్రమాలు ఏడబ్ల్యుడబ్ల్యు అండ్ ఏఎస్‌హెచ్ లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్లు సహాయం చేయుట వంటి కార్యక్రమాలను అంగన్వాడీ కేంద్రం నందు స్థానిక లబ్ధిదారులకు అవగాహన కల్పించడం జరిగింది. ఏడవ పోషకాహార పక్షోత్సవంలో నిర్దేశించిన నాలుగు అంశాల గురించి అవగాహన కల్పించారు.

**నాలుగు అంశాలు :** వెయ్యి రోజుల సంరక్షణ, పోషణ ట్రాకర్‌లో స్వయంగా లబ్ధిదారులు నమోదు చేసుకోవడం, పోషక పోషకాహార లోపాలకు గురైన పిల్లల ప్రత్యేక సంరక్షణ ఆరోగ్యవంతమైన జీవనశైలి కల్పించేందుకు కార్యకర్తలు కృషి చేయాల్సి ఉందనిఅన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి పరిధిలోని తల్లులు గర్భవతులు బాలింతలు ఉన్నారు.

## వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు-2025 కరపత్రాల విడుదల



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మంగళవారం వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు-2025కు సంబంధించి కరపత్రాలను బీజేపీ జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ బిల్లు ద్వారా ముస్లిం సమాజానికి లాభాలు చేకూరనున్నాయని పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీ మోర్చా కార్యకర్తల ద్వారా ప్రతి ఇంటిలోని ముస్లిం మహిళలకు, యువతకు ఈ సవరణ బిల్లు ద్వారా వచ్చే ప్రయోజనాలు తెలియజేయాలని సూచించారు. అలాగే, కొన్ని రాజకీయ పార్టీలు ముస్లిం సమాజాన్ని తమ స్వార్థ రాజకీయ అవసరాల కోసం ఉపయోగించడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ఈ బిల్లుతో ముస్లిం సమాజానికి నష్టం జరుగుతుందనే అపోహలను ప్రజల్లోనుండి తొలగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యరబోలు రాజేశ్, రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు మొగరాల సురేష్, ముస్లిం మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు షేక్ లాల్ ఖాజా మస్తాన్, హిదాయతుల్లా, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు ముక్కు రాధాకృష్ణ, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి హర్షవర్ధన్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కరణం సుభాషిని, జిల్లా కార్యదర్శి పరశురాం, రామలింగాపురం మండల అధ్యక్షులు మదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెరువు పూడిక తీత పనుల పరిశీలన




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం ఊటుకూరులో ఉపాధి హామీ పనుల్లో భాగంగా జరుగుతున్న చెరువు పూడిక తీత పనులను ఏపీవో సుభాషిని పరిశీలించారు. కూలీల యొక్క మాస్టర్‌ను పరిశీలించి తగిన సూచనలు ఇచ్చారు. కూలీలకు కనీస కూలీపడే విధంగా పనులు చేయించాలని క్షేత్ర సహాయకులకు తెలిపారు. ఉదయాన్నే ఆరు గంటలకు పనుల్లోకి వెళ్లి 10 గంటల వరకు పనులు చేయాలని అప్పుడే నిర్దేశించిన కూలీ వస్తుందని ఆమె తెలిపారు. కొలతల ప్రకారం పనులు చేయని యెడల సక్రమంగా కూలీ రాదని ఆమె తెలిపారు. కాబట్టి నిర్దేశించిన సమయంలో నిర్ణయించిన కొలతల ప్రకారం పనులు చేసి 300 రూపాయల కూలీని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు క్షేత్ర సహాయకురాలు బి.నాగేశ్వరి కూలీలు ఉన్నారు.

## 24న పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మండలంలో పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు 24వ తేదీన నిర్వహించాలని ఎంపీడీవో కే.శ్రీనివాసరెడ్డి తెలిపారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించేందుకు తగిన సూచనలు అందజేశారు. ఈ వేడుకల్లో భాగంగా గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలు, అన్ని శాఖల అధికారుల భాగస్వామ్యంతో అన్ని గ్రామపంచాయతీలలో ప్రత్యేక గ్రామసభలో నిర్వహించాల్సిందిగా కార్యదర్శులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక కింద ప్రణాళిక చేయబడిన కనిపించే ఆస్తులకు శంకుస్థాపన, వాల్ ఆఫ్ గవర్నెన్స్ లేదా పంచాయితీ అచీవ్మెంట్స్ గ్యాలరీని ఏర్పాటు చేయుట, పంచాయతీ విరాసక్తి యొక్క మ్యాపింగ్ ఇందులో 100 సంవత్సరాల వారసత్వ నిర్మాణాలు లేదా సాంస్కృతిక సంప్రదాయాల గుర్తింపు, వాటిని గ్రామ సూచిక సూచిక బోర్డులపై ప్రదర్శించడం చేయాలి. అదేవిధంగా మండల స్థాయిలో నా పంచాయతీ నా ప్రైడ్ అనే నినాదంతో పంచాయతీరాజ్ దినోత్సవం వేడుకలను మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు అందరూ మండల స్థాయి అధికారులు ఎంపీటీసీ సభ్యులు హాజరై కార్యక్రమాలు విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## తిరుమల పాలడైరీ వారి
# మరో ఔట్-లెట్ ప్రారంభం

▶ ప్రొప్రైటర్ నంద కిషోర్ రెడ్డి




**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** తిరుమల పాలంటేనే ఒక నమ్మకం.. వారి ఉత్పత్తులకు మార్కెట్‌లో ఎప్పుడూ అగ్రస్థానమే. ఇప్పటికే పొదలకూరు పట్టణంలోని శ్రీనివాసపురానికి వెళ్లే దారిలో ఒక ఔట్-లెట్ వుండగా.. తాజాగా నెల్లూరు రోడ్, టైలర్స్ కాలనీ ఫ్రెండ్స్ కేఫ్ పక్కన మరో ఔట్-లెట్‌ను నేడు 8 గంటలకు ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు నంద కిషోర్‌రెడ్డి అన్నారు. కష్టమర్ల ఆదరణ బాగుందన్నారు. పాలు, పెరుగుతో పాటు, పాల ఉత్పత్తులు, ఐస్-క్రీంలు, దోశ పిండి, పన్నీర్ ప్యాకెట్లు, నెయ్యి, లస్సీ, స్వీట్లు ఇలా అన్ని రకాల తిరుమల ప్రొడక్ట్స్‌తో పాటుగా ప్రత్యేకంగా ఐస్ లేకుండా చెరుకు రసం అన్ని రకముల పండ్లు జ్యూసులు న్యాచురల్ ఐస్ క్రీమ్ లభించును, అన్ని కార్యక్రమాలకు, ఐస్ క్రీమ్స్ సప్లై లభించును. మిగతా వివరాలకు తమను 9666822293 నంబర్లలో సంప్రదించవచ్చన్నారు. ఇంతటి ఆదరణ అందిస్తున్న కష్టమర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

# నష్టాల్లో పొగాకు రైతులు

**జిల్లాలోని పొగాకు రైతులు ప్రస్తుత ఏడాది తీవ్రంగా నష్టపోక తప్పడం లేదు. గత రెండేళ్ల నుండి రికార్డు స్థాయిలో ధరలు పలికినప్పటికీ ఆశతో ప్రస్తుత ఏడాది విస్తీర్ణాన్ని పెంచి సాగు సమాయత్తమైన రైతులకు నిరాశే ఎదురైంది. ఫలితంగా నష్టాలు తప్పడం లేదని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వేలంలో పాల్గొనే వ్యాపారస్తులు పోటీపడి పొగాకును కొనుగోలు చేయకపోగా ధరలు పెంచేందుకు ఏమాత్రం సుముకత చూపడం లేదు. దీంతో జిల్లాలోని డీసీపల్లి, కలిగిరి వేలం కేంద్రం పరిధిలోని పొగాకు రైతులు నష్ట పోక తప్పదని ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే..**

- లభించని గిట్టుబాటు ధరలు
- ఆందోళన చెందుతున్న రైతాంగం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** జిల్లాలో డీసీపల్లి, కలిగిరి పొగాకు వేలం కేంద్రాల పరిధిలో వేలాది మంది రైతులు పొగాకు సాగును చేస్తూ ఏళ్ల తరబడి నుండి జీవనం సాగిస్తున్నారు. అలాంటి తరుణంలో ఏడాది ఏడాది పెట్టుబడులు రెట్టింపు అవుతున్నాయి తప్ప గిట్టుబాటు ధరలు లభించడం లేదని ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. గత రెండు సంవత్సరాలు కిలో గరిష్ట పొగాకు ధర 350 రూపాయలు పలుకుగా, ప్రస్తుత ఏడాది 280 రూపాయలు మాత్రమే పలుకుతుందని రైతులు వాపోతున్నారు. గత ఏడాది రికార్డు స్థాయిలో ధరలు నమోదైనప్పటికీ ప్రస్తుత ఏడాది అవే ధరలు పలుకుతాయని నమ్మకంతో రైతులు విస్తీర్ణాన్ని పెంచి పంటను సాగు చేశారు. అయితే వేలం ప్రారంభమై నెల రోజులు దాటిన వ్యాపారస్తుల్లో ఏ మాత్రం తేడా కనిపించడం లేదని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడైతే వ్యాపారస్తుల్లో పోటీతత్వం నెలకొంటే అప్పుడే ధరలు పెరిగే అవకాశం ఉందని బోర్డు అధికారులు రైతులు చెబుతున్నారు. ఇలాంటి తరుణంలో వేలం ప్రారంభం నుంచి కిలో గరిష్ట ధర 280కు మించి పెరగడం లేదు. ఈ తరుణంలో రైతులు నష్టపోక తప్పడం లేదు. ఒక బేరన్ కు సంబంధించిన పొగాకును పండించాలంటే ప్రస్తుత ఏడాది పది లక్షల రూపాయల వరకు పెట్టుబడులు అవుతున్నాయని రైతులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఇవే గరిష్ట ధరలు పలికినట్లయితే ఒక బ్యారనుకు రెండు నుంచి మూడు లక్షల రూపాయలు నష్టపోక తప్పదని రైతులు చెబుతున్నారు. కూలీల ఖర్చు దగ్గర నుంచి ముఠా కూలీలు, బ్యారన్ కు వాడుతున్నటువంటి కర్ర, సాగునీరు అందించడం లాంటి పనులకు ప్రస్తుత ఏడాది విపరీతంగా పెట్టుబడులు పెట్టాల్సి వచ్చిందని రైతులు పెదవి విరుస్తున్నారు. ఈ నేపథ్యంలో వేలంలో ధరలు పెరగకపోగా తీసుకెళ్లిన పొగాకు కూడా కొనుగోలు చేయకుండా వెనక్కి పంపించడం దారుణమని రైతులు తమ ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాలతో తగు సమయంలో వర్షాలు పడనందున పొగాకు రైతులు నానా తంటాలు పడి పంటను కాపాడుకొని వేలానికి తీసుకువెళ్తే వ్యాపారస్తులు కుమ్మక్కు అయ్యి సిండికేట్‌గా ఏర్పడి ధరలను పెంచడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా పొగాకు వేలంలో గరిష్ట ధరలతో పాటు సరాసరి ధరలు కూడా నిలకడగా ఉన్నట్లయితే రైతుకు తగు గిట్టుబాటు ధర లభిస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి తరుణంలో గరిష్ట ధరలు పెరగకపోగా సరాసరి ధరలు వ్యత్యాసంలో ఉంటున్నాయి. దీంతో ప్రస్తుత ఏడాది పొగాకు రైతులు నష్టపోక తప్పడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా బోర్డు అధికారులు వ్యాపారస్తులతో చర్చలు జరిపి గిట్టుబాటు ధరలు లభించేలా చర్యలు తీసుకోవాలని జిల్లాలోని పొగాకు రైతాంగం కోరుతున్నారు.

విద్యుత్ మోటార్లను దొంగిలించిన..

# ముద్దాయిలు అరెస్టు



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** తోటపల్లి గూడూరు మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో పలుచోట్ల రైతుల పొలాలలో ఉన్న విద్యుత్ మోటార్లను దొంగిలించిన ముద్దాయిలను పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం తోటపల్లి గూడూరు పోలీస్ స్టేషన్లో అడిషనల్ ఎస్పీ సౌజన్య నెల్లూరు రూరల్ డీఎస్పీ జి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ సౌజన్య మాట్లాడుతూ.. చెడు వ్యసనాలకు బానిసలుగా మారిన కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెంకి చెందిన కత్తుల బాబి, పొట్లూరు పూర్ణచంద్రరావు చౌటూరు శీనులను కొడవలూరులో అదుపులోకి తీసుకున్నారు. కత్తుల బాబి నుంచి విద్యుత్ మోటార్లు ఇనుప పైపులు ఆటో స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ షుమారు రూ.5లక్షలు ఉంటుందని అంచనా, ఐదువేల సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నేరస్తులపై కఠిన చర్యలు తీసుకోవడం తోపాటు భవిష్యత్తులో చోరీలు జరగకుండా నివారిస్తామ న్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణ విషయంలో పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారని ఏఎస్పీ తెలిపారు. కేసును ఛేదించడంలో కృషి చేసిన సిబ్బందికి రివార్డులు అందజేశారు. కార్యక్రమంలో కృష్ణపట్నం పోర్టు సీఐ ఎం.రవినాయక్, ఎస్ఐ జి.వీరేంద్రబాబు, ముత్తుకూరు ఎస్ఐ పి.విశ్వనాథరెడ్డి, కృష్ణపట్నం పీఎస్ ఎస్ఐ శ్రీనివాసులురెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లాలో అరుదైన కన్ను శస్త్రచికిత్సలు విజయవంతం

**వెంకటాచలంలో ఐదు డీఈఎంకే సర్జరీలు ఒకేరోజు**

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలంలోని స్వర్ణ భారత్ ట్రస్ట్ ఆవరణలో నూతనమైన శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్‌లో అరుదైన (డీఈఎంకే) శస్త్రచికిత్సలు ఒకేరోజు ఐదు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఇది నెల్లూరు జిల్లాలో జరగడం తొలిసారి. సాధారణంగా ఈ తరహా ఆధునిక కన్ను మార్పిడి శస్త్రచికిత్సలు పెద్ద నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉండగా, ఇప్పుడు నెలకు ఒకసారి వెంకటాచలంలోని ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్‌లో నిర్వహించనున్నారు. దీని ద్వారా స్థానిక ప్రజలకు ప్రయాణ ఖర్చులు లేకుండా అత్యాధునిక వైద్య సేవలు అందనున్నాయి. ఈ శస్త్రచికిత్సలను ప్రముఖ నేత్రవైద్య నిపుణులు డాక్టర్ సుశాంక్ నేతృత్వంలో డాక్టర్ ఆదిత్య, డాక్టర్ మౌనికల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ అడ్మినిస్ట్రేటర్ వాసు బాబు, సెంటర్ అడ్మిన్ వెంకటరావు, అనుబ్ బాబు పాల్గొన్నారు. పరిసర గ్రామ ప్రజలు ఈ అరుదైన అవకాశాన్ని వినియోగించుకోవాలని వైద్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఘనంగా పదవీ విరమణ వేడుకలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం కాటేపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంకినపల్లి లక్ష్మిరెడ్డి పదవీ విరమణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ఆడిటర్ జనరల్ పి.కిషోర్‌రెడ్డి హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన కావించారు అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ.. లక్ష్మిరెడ్డి ఈ పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పాఠశాల నిర్వహణ సక్రమంగా ఉండేలా నైపుణ్యతగా నిర్వర్తించారని వారు అన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులతో సామరస్య పూర్వకంగా వ్యవహరిస్తూ ఎవరికీ మనస్సు బాధపడే విధంగా తన ప్రవర్తన లేకుండా పాఠశాల విధులను నిర్వర్తించేవారు ఉన్నారు. ఆయన మొట్టమొదటిగా స్పెషల్ టీచర్‌గా 398 రూపాయలకు ఉద్యోగంలో చేరి తర్వాత సెకండరీ గ్రేడ్ టీచర్‌గా ఆ తర్వాత స్కూల్ అసిస్టెంట్‌గా చివరికి ప్రధానోపాధ్యాయులుగా పదవీ బాధ్యతలు నిర్వర్తించి పదవీ విరమణ చేస్తున్నారన్నారు. ఆయన పదవీకాలంలో అనేకమంది విద్యార్థులను వారి జీవితాలకు ఒక గమ్యాన్ని చూపించి వెలుగును పంచారన్నారు. ఉపాధ్యాయుడు అంటే ఇంటికి తండ్రి ఎలాంటి వాడు పాఠశాలకు అలాంటివాడని వారన్నారు. విద్యార్థుల భవితవ్యాన్ని సక్రమ మార్గంలో నిర్వర్తించి వారికి ఉన్నత స్థితిని పొందేందుకు తగిన ప్రోత్సాహాన్ని సూచనలను అందిస్తూ తమదైన శైలిలో విద్యాబోధన చేసేవారు ఉన్నారు. విద్యార్థులు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకూడదని వారి అవసరాలను గుర్తించి వెంటనే పరిష్కరించేవారున్నారు. కొందరు వక్తలు మాట్లాడుతూ ఎక్కడో కలిగిరి మండలంలో మారుమూల చిన్న పల్లెటూరులో జన్మించి అనేక ఒడి దుడుకులు ఎదుర్కొని కష్టపడి చదివి ఈ స్థితికి చేరారు అన్నారు. కేవలం అతనే కాకుండా వారి కుమారులను సరైన మార్గంలో నడిపి ఉన్నత స్థితికి చేర్చిన గొప్ప సమయస్ఫూర్తి కలిగిన వారని తెలిపారు. అలాగే తన మేనల్లుడుని తన దగ్గరే ఉంచుకొని ఉన్నతంగా చదివించి నేడు రాష్ట్ర ఆడిటర్ డిపార్ట్మెంట్లో జనరల్‌గా తయారు చేశారన్నారు. మనసు అందరికీ ఉంటుందని కొంతమందికే ఇతరులు ఉత్తమ స్థితిలో ఉండాలని కోరుకునేవారు కొందరే ఉంటారన్నారు. ఆ కొందరిలో లక్ష్మిరెడ్డి ఒకరిని వారు తెలియజేశారు. వారి కుటుంబంలో ఆయన సోదరుడు రెసిడెన్షియల్ కాలేజీలో ప్రిన్సిపాల్‌గా పని చేస్తూ ఇటీవల కాలంలో పదవి విరమణ పొందారని వారి కుమారులు కూడా ప్రస్తుతం ఉన్నతంగానే ఉన్నారన్నారు. ఈ విశ్రాంత సమయంలో ఇప్పటివరకు విద్యార్థుల జీవితం భవిష్యత్తు కోసం కష్టపడ్డారని ఇక నుండైనా సేవా కార్యక్రమాలలో పాలుపంచుకోవాలని వారు తెలిపారు. గొప్ప మనసున్న మారాజుగా ఇప్పటివరకు సుమారు 41 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో గడిపే ఎలాంటి మచ్చలేని మహారాజుగా పదవీ విరమణ పొందుతున్న లక్ష్మీరెడ్డికి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. చివరగా లక్ష్మిరెడ్డి సతీమణి సంపూర్ణ దంపతులను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ గంగరాజు, వింజమూరు ఎంఈఓ మధుసూదన్ రెడ్డి, కలిగిరి ఎంఈఓ సురేష్, కలిగిరి కొండాపురం మండలాల ఉపాధ్యాయులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఆత్మీయులు ఎల్.బాలిరెడ్డి దంపతులు, బి.కొండారెడ్డి, విశ్వనాథరెడ్డి వారి కుటుంబ సభ్యులు బి.మాల్యాద్రి బి.గంగాధర్ రెడ్డి ఎన్.అంకిరెడ్డి, ఎం.కృష్ణారెడ్డి, కాటం రవీంద్రారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం వనజాక్షి శ్రీనివాసులు, డి.శ్రీనివాసులు, సరళ, నరసింహ చారి, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, శివకుమార్, మాధవరావు, డివి కృష్ణారెడ్డి, వివేకానంద ప్రిన్సిపాల్ మద్దూరు గోపాల్ రెడ్డి, గోపిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఇతర పరిసర మండలాల ఉపాధ్యాయ బృందం సచివాలయ సిబ్బంది స్థానిక గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# టీడీపీలో బయటపడ్డ విభేదాలు

- దళితురాలు పట్ల వివక్షత చూపుతున్నారని ముదివర్తి మహిళ సర్పంచ్ ఆవేదన
- అన్యాయంగా చెక్ పవర్ రద్దు చేశారని ఆవేదన



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో దళిత మహిళా సర్పంచ్ పట్ల నాయకులు అధికారులు వివక్షత చూపుతున్నారని మండలంలోని ముదివర్తి గ్రామానికి చెందిన సర్పంచ్ విడవలూరు నిర్మలమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు గ్రామ సచివాలయంలో మంగళవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇటీవల తన చెక్ పవర్ ను రద్దు చేయడం దారుణం అన్నారు. ఎందుకు రద్దు చేశారో కూడా చెప్పలేని పరిస్థితులు అధికారులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేసింది. 2021లో తాను టీడీపీ మద్దతుతో గెలిచారని తెలిపారు. గ్రామ టిడిపి నాయకుడిగా ఉన్న రఫీ తనను మోసం చేశారని తనకు తెలియకుండా బ్యాంక్ అకౌంట్ తన వద్ద ఉంచుకొని తాను ఎక్కడ  సంతకం పెట్టమంటే అక్కడ పెట్టేదాన్ని వాపోయింది. అనంతరం కోవూరు ఎమ్మెల్యేగా గెలిచిన నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి వద్దకు కూడా తానే తీసుకెళ్లి పరిచయం చేశాడని కొంతకాలం తాను కూడా రఫీ మాటలు విని వైసిపి ప్రభుత్వం లోనే విధులు నిర్వహించాలని తెలిపారు. అయితే ఇటీవల కూటమి  ప్రభుత్వం గెలవగానే రఫీ అనే వ్యక్తి తనను మళ్ళీ కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వద్దకు తీసుకెళ్లి పరిచయం చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం రఫీ అనే వ్యక్తి చెప్పినట్టు చేయటం లేదని ఉద్దేశంతో దళితరాలను కూడా చూడకుండా వివక్షత చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. తాను చెక్ పవర్ రద్దు కావడంతో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లి జరిగిన విషయాన్ని తెలియజేశామన్నారు. ఇప్పటికైనా గ్రామంలో తనపై విచారణ జరిపి  అక్రమంగా ఏమైనా చేసి ఉంటే చెక్ పవర్ ను రద్దు చేయాల్సిన అధికారులు తనకు తెలియకుండానే చెప్పారు రద్దు చేశారని వాపొయింది. మరో సంవత్సర రోజులు మాత్రమే తనకు పదవీకాలం ఉందని ఈ సమయంలో అన్యాయంగా రద్దు చేయడం వల్ల గ్రామంలో అభివృద్ధి కుంటుపడుతుందని ఆవేదన చెందారు. ఇప్పటికైనా అధికారులు గ్రామస్థాయిలో విచారం జరిపి తన చెక్ పవర్‌ను పునరుద్ధించాలని ఆయన వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఇమాంబాషా, స్థానిక దళితులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

## డీఎస్పీ సింధు ప్రియా హచ్చరిక



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నగరంలో ఆకతాయిలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలతో డీఎస్పీ సింధుప్రియా హెచ్చరించారు.  మంగళవారం జిల్లా ఎస్పీ  జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సిహెచ్ సౌజన్య సూచనల మేరకు, టౌన్ డీఎస్పీ సింధు ప్రియ అధ్వర్యంలో ముమ్మరంగా ఆకతాయిలను గుర్తిస్తూ, వారి భరతం పడుతున్నట్లు చెప్పారు. ఇప్పటికే 50 మందికి పైగా రిఫ్ రాఫర్లు, ట్రబుల్ మాంగర్స్‌లను గుర్తించి, వారితోపాటు వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి, బైండోవర్ చేసుకున్నట్లు తెలిపారు. నెల్లూరు టౌన్‌లో మహిళలు, యువతులను వేధిస్తున్న పోకిరీలు ఎక్కువగా ఉంటున్న హాట్ స్పాట్లు గుర్తించి జల్లెడ పడుతూ ప్రత్యేక నిఘా ఉంచినట్లు పేర్కొన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ శాంతిభద్రతలకు ఆటంకం కలిగించే వారిని ఉపేక్షించేది లేదన్నారు. గతంలో నేరాలకు పాల్పడిన ముద్దాయిలపై నిఘా పెంచామన్నారు. లిప్రవర్తనలో మార్పు లేకుండా ప్రజాశాంతికి భంగం కలిగిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు. తీసుకుంటున్నామన్నాడు.ప్రతి నేరస్తుడిపై పటిష్ఠ నిఘా నిరంతరం ఉంటుందని. నేర ప్రవర్తనను మానుకొని ప్రజలతో సహేతుకంగా మెలుగుతూ ఎవరికీ ఎటువంటి ఇబ్బంది కలిగించకుండా జీవించాలని సూచించారు. నేరాలకు పాల్పడి జీవితాలను సర్వనాశనం చేసుకోవద్దని హెచ్చరికలు జారీ చేశారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన, స్నేహిత ులు, వారి కదలికలను గమనిస్తూ ఉండాలని సూచన, తల్లిదండ్రులదే పిల్లల బాధ్యత. జైలుకెళ్ళి జీవితాలను సర్వనాశనం చేసుకోవద్దని చెప్పారు. కత్తులు, మారణాయుధాల దొరికితే జైలుకే అన్నారు.  పోలీసులకు ఎవరైనా దొరికితే వారి జీవితం జైలు పాలే అన్నారు. మహిళలు, దంపతులు, బాలలు, బాటసారులు, ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్ల వాహనాలను ఆపి బహిరంగంగా రహదారులపై కూర్చుని మద్యం సేవిస్తూ, బెదిరింపులకు, ఆకతాయి చర్యలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవరించి, వారి వాహనాలు జప్తు చేస్తామన్నారు. ఆకతాయిల వేధింపులపై ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, బాధితుల వివరాలను గోప్యంగా ఉంచుతామని, ఆకతాయిలపై తగిన చర్యలు తీసుకుంటామని  వెల్లడించారు.

# జిల్లా వ్యాప్తంగాజూనియర్ సివిల్ జడ్జిల బదిలీ

## రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా జూనియర్ సివిల్ జడ్జిలను బదిలీ చేస్తూరాష్ట్ర హైకోర్టు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. నెల్లూరు 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ బి.అఖిలను ప్రకాశం జిల్లా అద్దంకి అదనపు జుడిషియల్ మెజిస్ట్రేట్‌గా బదిలీ చేశారు. నెల్లూరు నాలుగవ అదనపు జుడిషియల్ మెజిస్ట్రేట్ టి.భాస్కర్‌ను కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ కోర్టు జూనియర్ సివిల్ జడ్జిగా బదిలీ చేశారు. నెల్లూరు 5వదనపు  జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ జి.దేవికను విజయవాడ మొదటి అదనపు జూనియర్  సివిల్ జడ్జిగా బదిలీ చేశారు. నెల్లూరు మొబైల్ కోర్ట్ న్యాయమూర్తి నల్లబోలు లావణ్యను విశాఖపట్నం జిల్లా మాడుగుల కోర్ట్ జూనియర్ సివిల్ జడ్జిగా బదిలీ చేశారు.  నెల్లూరు ఎక్సైజ్ కోర్ట్ మెజిస్ట్రేట్ టి.సుయోధనను కడప జిల్లా రాయచోటి ప్రిన్సిపల్  జూనియర్ సివిల్ జడ్జిగా బదిలీ చేశారు. అలాగే గూడూరు కోర్ట్ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జిగానున్న పి.లోకనాథంను అనంతపురం జిల్లా కదిరి కోర్ట్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా బదిలీ చేశారు. కోట కోర్టు జూనియర్ సివిల్ జడ్జ సిహెచ్ భరత్ కమల్ ను కడప జిల్లా లక్కిరెడ్డిపల్లి జూనియర్ సివిల్ జడ్జిగా బదిలీ చేశారు. కోవూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి కాత్యాయిని  ప్రకాశం జిల్లా చీరాల మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా బదిలీ చేశారు. సూళ్లూరుపేట కోర్టు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.అనిల్ కుమార్‌ను కర్నూలు ఎక్సైజ్ కోర్టు మెజిస్ట్రేట్‌గా బదిలీ చేశారు. వెంకటగిరి కోర్టు జూనియర్ సివిల్ జడ్జి ఓ.అనూషను కృష్ణాజిల్లా నూజివీడు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా బదిలీ చేశారు. నాయుడుపేట కోర్టు జూనియర్ సివిల్ జడ్జి పి.సంయుక్త ను సూళ్లూరుపేట కోర్ట్  ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా బదిలీ చేశారు. సూళ్లూరుపేట కోర్ట్ అదనపు జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఎస్.అనూషను కర్నూలు మొబైల్ కోర్టు న్యాయమూర్తిగా బదిలీ చేశారు. ప్రకాశం జిల్లా చీరాల మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి నిషాద్ నాజ్ షేక్‌ను నెల్లూరు నాలుగవ అదనపు జుడిషియల్ మెజిస్ట్రేట్గా  బదిలీ చేస్తూ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. కాగా రాష్ట్రవ్యాప్తంగా 106 మంది జూనియర్ సివిల్ జడ్జిలను రాష్ట్ర హైకోర్టు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే కోయిలకుంట్ల కోర్టు జూనియర్ సివిల్ జడ్జిగానున్న అబ్దుల్ రహమాన్ నెల్లూరు మూడో అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా  బదిలీ చేస్తూ రాష్ట్ర హైకోర్టు కోర్టు ఉత్తర్వులు చేసింది. కదిరి కోర్ట్ జూనియర్ సివిల్ జడ్జి పి.మీనాక్షి సుందరిని నాయుడుపేట జూనియర్ సివిల్ జడ్జిగా బదిలీ చేశారు. అలాగే చిత్తూరు జిల్లా నగిరి కోర్టు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.విష్ణువర్మను వెంకటగిరి కోర్టు జూనియర్ సివిల్ జడ్జిగా బదిలీ చేశారు.

## మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాల ప్రవేశ పరీక్షలు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా గొలగమూడిలోని మహాత్మ జ్యోతిబా పూలే బాలికల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశ పరీక్ష ఈ నెల 27న, 6వ తరగతి నుంచి 9వ తరగతుల బ్యాక్లాగ్ సీట్ల పరీక్షలు 28న జరుగనున్నాయి. హాల్ టికెట్లు mjpapbcwreis.apcfss.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. విద్యార్థులు తప్పనిసరిగా హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ వీవీ రమణ ప్రసాద్ తెలిపారు.

# వాల్టా చట్టం అమలు ఏదీ?

- అనుమతులు లేని బోర్లు గుర్తించిన విజిలెన్స్
- కోళ్ళమిట్టలో తనిఖీలు చేసిన విజిలెన్స్ బృందం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** వాల్టా చట్టం అమలు ఏది.. చట్టాన్ని అతిక్రమించి నిబంధనలకు విరుద్ధంగా లోతైన బోర్లు ఏర్పాటు చేయడంపై జిల్లా విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పంటపాలెం గ్రామపంచాయతీ కోళ్ల మిట్ట గ్రామంలో అనుమతి లేని బోర్లను పరిశీలించారు. వెంకటేశ్వర్లు అనే వ్యక్తి రాష్ట్ర ప్రభుత్వానికి ఈ అక్రమ బోర్లపై ఫిర్యాదు చేయడంతో అధికారులు స్పందించారు. ఈ నేపథ్యంలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుభాన్, ఏఓ వేణుగోపాలు ఈ ప్రాంతంలో పర్యటించి వివరాలు తెలుసుకున్నారు. తాసిల్దార్ స్వప్నతో కలిసి ఈ తనిఖీలు చేశారు. 13 మంది వాల్టా చట్టాన్ని విస్మరించి బోర్లు వేసి ఉన్నారని అధికారులు తెలిపారు. దీంతో ఐదు బోర్లు పరిశీలించారు. వీటికి ఇటువంటి అనుమతులు లేవని రెవెన్యూ శాఖ నిర్ధారించింది. ఇదిలా ఉండగా తనిఖీలు చేస్తుండగా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు డిపార్ట్మెంట్ నుంచి ఫోన్‌కాల్ వచ్చింది. ముఖ్యమైన సమావేశం ఉందని వెనక్కి రావాలంటే సందేశం రావడంతో తనిఖీలు నిలిపివేసి వెళ్లిపోయారు. ఈ విషయాన్ని తాసిల్దార్ తెలియజేశారు. మరో రెండు రోజుల్లో మిగిలిన బోర్లు తనిఖీలు చేస్తామని అధికారులు తెలిపారు. ప్రస్తుతం చేసిన అధికారుల తనిఖీల్లో బోర్లు ఎన్ని, అనుమతులు ఉన్నాయా లేవా, భూమి ఎవరిది, లీజు ప్రాతిపదికన ఎవరు బోర్లు వేసుకొని ఉన్నారు. విద్యుత్ కనెక్షన్లు ఎన్ని ఉన్నాయి వ్యవసాయమా కమర్షియలా అనే విషయాలను విజిలెన్స్ అధికారులు నమోదు చేసుకున్నారు. వీరందరిపై కేసులు నమోదు చేస్తామని మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అవార్డుగ్రహీతలకు అభినందన సన్మానాలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరుకు చెందిన శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశేశ్వరాలయ ప్రధాన అర్చకులు, రాష్ట్ర బ్రాహ్మణ సమాఖ్య ఉపాధ్యక్షులు మేళ్ళచెరువు శివ కుమార్ శర్మ (శివయ్యస్వామి) ఆయన కుమారుడు, అర్చకులు మేళ్ళచెరువు సంతోష్‌కుమార్‌స్వామిలు అవార్డులు పొందిన సందర్భంగా పలువురు మంగళవారం వారిని ఘనంగా సన్మానించి అబి నందనలు తెలిపారు. సోమవారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింహాచలంలో నిర్వహించిన భారీ కార్యక్రమంలో శివకుమార్‌శర్మకు స్మార్టగురు, సంతోష్ కుమార్ స్వామికి స్మార్టశిరోమణి అవార్డులు లభించడం తెల్సిందే. ఎన్‌ఎస్‌లైవ్ ఆస్ట్రోప్రవేట్‌లిమిటెడ్ ఆర్యన్ అస్ట్రోలజీ రీసెర్చ్‌సెంటర్ వారు ఆయనకు కేంద్ర మాజీ పౌరవిమానయాన శాఖామంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు, విశాఖపట్టణం ఆర్‌ఎస్‌ఎస్ సంఘసంచాలక్ టి.వి.రమణ చేతుల మీదుగా వారికి అవార్డులు ప్రధానం చేశారు. దాంతో మంగళ వారం అనేక మంది శివాలయ కమిటీ సభ్యులు, భక్తులు, వివిద ప్రజాసం ఘాల ప్రతినిధులు వారిని ఘనంగా సన్మానించారు. ఏపియుడబ్ల్యూజె జిల్లా ఉపాధ్యక్షుడు, ఎల్‌ఆర్‌పల్లి ఉన్నతపాఠశాల ఎగ్జిక్యూటివ్‌కమిటీ చైర్మెన్, శ్రీరామానాట్యమండలి అధ్యక్షులు సోమా వెంకటసుబ్బయ్య, కార్యవర్గ సభ్యులు దేవరపాటి చిన్నబాబు, నాట్యమండలి సభ్యులు శివకుమార్‌శర్మ, సంతోష్‌కుమార్‌శర్మలను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి అబినందనలు తెలిపారు.

# ఈఎస్ఐ ఆసుపత్రుల వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి

## ఇన్‌చార్జ్ కమిషనర్ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** కార్మికుల కోసం ఈఎస్ఐ పథకం ఒక హెల్త్ ఇన్సూరెన్సు వంటిదని, వాటి ఆసుపత్రుల ద్వారా వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని నెల్లూరు నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ వైఓ నందన్ తెలియజేశారు. ఈఎస్ఐ పథకం సేవలను పొందేందుకు అవసరమైన విధానాలపై అవగాహన సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న ఇన్‌చార్జ్ కమిషనర్ నందన్ మాట్లాడుతూ.. ఈఎస్ఐ ద్వారా కవర్ చేయబడిన కార్మికులకు, వారి కుటుంబాలకు నిర్దేశించిన ఆసుపత్రుల ద్వారా సమగ్ర వైద్య సంరక్షణను అందిస్తాయని తెలిపారు. ఈఎస్ఐ తన ఆసుపత్రులు, డిస్పెన్సరీల నెట్‌వర్క్ ద్వారా, అలాగే ప్రైవేట్ ఆసుపత్రులతో భాగస్వామ్యం ద్వారా ఈ సంరక్షణను అందిస్తుందని, ఈ పథకం లబ్ధిదారుల ఖర్చుపై పరిమితులు లేకుండా అవసరమైన చికిత్సను పొందేలా చూడటం లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. నెల్లూరు నగర పాలక సంస్థలో పని చేస్తున్న రెగ్యులర్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అత్యవసర వైద్య సదుపాయాల కోసం మెడికవర్ ఆసుపత్రి లేదా ఒక పొగతోటలోని అనసూయ ఆసుపత్రులలో సేవలను పొంది, వైద్య బిల్లులను ఈఎస్ఐ ఆసుపత్రికి అందజేసి రియంబర్స్మెంట్ పొందగలరని తెలిపారు. సాధారణ అనారోగ్యాలకు ఈఎస్ఐ ఆసుపత్రిని సందర్శించాలని, వైద్యుల సిఫార్సు మేరకు తిరుపతిలో వైద్య సేవలను అందిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, ఈఎస్ఐ ఆఫీస్ మేనేజర్ శివాజీ, వైద్యులు వెంకటేశ్వర్లు, నరేంద్ర, నగరపాలక సంస్థ అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# బారాషహీద్ దర్గా రూరల్‌లో ఉండడం నా అదృష్టం

## సీఎం చంద్రబాబుకి బారాషహీద్ దర్గాపై ప్రత్యేకమైన గౌరవం ఉంది : రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలో బారాషహీద్ దర్గాలో 85లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న బారాషహీద్ దర్గా ముఖద్వారాలను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పరిశీలించారు. అదేవిధంగా ముస్లిం పెద్దల సలహాలు, సూచనలతోనే బారాషహీద్ దర్గాలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. అలాగే బారాషహీద్ దర్గా అభివృద్ధి కోసం గత 11 సంవత్సరాలుగా నా శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. అనంతరం 85లక్షల రూపాయల వ్యయంతో బారాషహీద్ దర్గా ముఖద్వారాల పనులు శరవేగంగా జరుగుతున్నాయి జులై నెలలో రొట్టెల పండుగ నాటికి ఒక ముఖ ద్వారం ప్రారంభించే విధంగా పనిచేస్తున్నామని తెలియజేశారు. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకి బారాషహీద్ దర్గా పై ప్రత్యేకమైన గౌరవం ఉంది. మంత్రి నారాయణ మరియు వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ సహాయ సహకారాలతో రాబోయే రోజుల్లో బారాషహీద్ దర్గా అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్న ఇన్‌చార్జ్ కమిషనర్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ వైఓ నందన్ పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా మంగళవారం స్థానిక 1వ డివిజన్ కల్తీ కాలనీ, నవలాకుల తోట, నారాయణ రెడ్డి పేట, కొత్త కాలువ సెంటర్ తదితర ప్రాంతంలో పర్యటించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సోమవారం అందుకున్న సమస్యను పరిష్కరించేందుకు నవలాకుల తోటలోని అర్జీదారుని కలుసుకున్న ఇన్‌చార్జ్ కమిషనర్, సమస్యపై సంభంధిత అధికారులతో చర్చించారు. నిర్ణీత సమయంలో సమస్యను పరిష్కరించాలని సూచించారు. డివిజను వ్యాప్తంగా ప్రధాన డ్రైను కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత క్రమం తప్పకుండా జరపాలని సూచించారు. అవసరమైన అన్ని ప్రాంతాల్లో డ్రైను కాలువల నిర్మాణాలకు ప్రణాళికలను సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. భవన నిర్మాణ సామాగ్రి రోడ్లను ఆక్రమించకుండా వార్డు సచివాలయ ప్లానింగ్ సెక్రటరీలు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. భవన నిర్మాణ సామాగ్రి వీధులకు




అంతరాయం కల్పిస్తూ ఉంటే వారి నుంచి జరిమానా వసూలు చేయాలని సూచించారు. నెల్లూరు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అనుమతుల ప్రకారం మాత్రమే కట్టుబడి జరిగేలా పర్యవేక్షించాలని అనుమతులు లేని అదనపు నిర్మాణాలు జరుగుతుంటే, ఆయా నిర్మాణాలను వెంటనే ఆపివేయాలని ఇంచార్జ్ కమిషనర్ ఆదేశించారు.

## సంపూర్ణ ఆరోగ్యం పోషణ్ పక్వాడ లక్ష్యం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** చిన్నారులు గర్భిణీలు బాలింతలు కిషోర్ బాలికలలో పోషక ఆహార లోపాన్ని అధిగమించి వారిని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు పోషణ పక్వాడా లక్ష్యం అని ఊటుకూరు పంచాయతీ తక్కెలపాడు అంగన్వాడి కార్యకర్త మద్దూరి చెన్నమ్మ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఊటుకూరు గ్రామంలో మెయిన్ అంగన్వాడి కేంద్రంలో పోషన్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషకాహార లోప నివారణ అవగాహనలో భాగంగా ఆకలి పరీక్ష నిర్వహణ, సీఎంఏఎం పై వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు సుజాత రాధ విజయలక్ష్మి, అంగన్వాడి తల్లులు చిన్నారులు పాల్గొన్నారు.

## విధుల నిర్వహణలో నిబద్ధతను పాటించండి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగులుగా నియమితులవుతున్న సిబ్బంది విధుల నిర్వహణలో నిబద్ధతతో వ్యవహరించాలని బదిలీపై వెళుతున్న కమిషనర్ సూర్యతేజ, ఇన్‌చార్జ్ కమిషనర్ నందన్‌లు సూచించారు. కరోనా సమయంలో విధుల నిర్వహణలో మృతి చెందిన కేవీ కృష్ణ కుమారుడు కె.సాయి చరణ్, జి.నారాయణ రెడ్డి కుమారుడు జి.శ్రావణ్ కుమార్‌లకు, అనారోగ్య కారణాలతో విధుల్లో మృతి చెందిన మహబూబ్ బాషా కుమారుడు అర్షద్ బాషా, వై.చెంచయ్య కుమార్తె వై.లక్ష్మి జ్యోత్స్నలకు కారుణ్య నియామక పత్రాలను కమిషనర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం అందజేశారు.

## నందనకు కమిషనర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ ఇన్‌చార్జ్ కమిషనర్‌గా ఉన్న వైఓ నందన్‌కు పూర్తి అదనపు బాధ్యతలు కమిషనర్‌గా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్.సురేష్ కుమార్ మంగళవారం ఉత్తర్వులను జారీ చేశారు. ఈ మేరకు కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ తదుపరి చర్యలను తీసుకోవాలని సూచించారు.

## జిల్లా జైలులో న్యాయ విజ్ఞాన సదస్సు



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర హైకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం నెల్లూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ కే.వాణి ఆధ్వర్యంలో మంగళవారం కాకుటూరు నందున్న జిల్లా కేంద్ర కారాగారం నందు న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే.వాణి మాట్లాడుతూ.. ముందుగా ముద్దాయిలను ఉద్దేశించి వారి యొక్క యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి భోజనం వసతులు వైద్య సదుపాయం అడిగి తెలుసుకున్నారు. తదుపరి వారి యొక్క కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. లాయర్ లేని వాళ్లకు ఉచితంగా లాయర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు తెలిసో తెలియకో చేసిన తప్పులు మరలా చేయరాదని ఇకనైనా బయటకు వెళ్లిన తర్వాత మంచిగా బతకాలని మీ తల్లిదండ్రులను భార్యాబిడ్డలను సంతోషంగా చూసుకోవాలని తెలిపారు. అలాగే మీకు ఏమి అవసరమైన మా లీగల్ కౌన్సిల్ మెంబర్స్‌ను సంప్రదించవలసినదిగా సూచించారు. అలాగే కేంద్రకారాగారం నందు పేరా లీగల్ వాలంటరీలను నియమించడం జరిగింది. వారి ద్వారా మీకు అవసరమైతే అర్జీల రూపంలో ఇవ్వవలసిందిగా కోరినారు తదుపరి గ్రీవెన్స్ బాక్స్‌ను ఓపెన్ చేసి చూసినారు తదుపరి మహిళా ఖైదీలను అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ హర్షవర్ధన్, బి.ప్రతాప్, రవితేజరెడ్డి, డిఎస్ కామేశ్వరి, సుభాషినమ్మ, ఝాన్సీ, జైలు సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 24న జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

**నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ :** ఈనెల 24వ తేది జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం 2025ను జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎం.విద్యారమ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి అందరూ జడ్పీటీసీలు, జిల్లా ప్రజాపరిషత్ కో ఆప్షన్ సభ్యులను ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు.

# విద్యుత్‌సమస్యలను వెంటనే పరిష్కరించాలి : సీపీఎం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో అనేక విద్యుత్ సమస్యలున్నాయని, వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పట్టణ సిపిఎం కార్యదర్శి కె.డేవిడ్‌రాజు లోక్‌అదాలత్ అధికారులను కోరారు. ఈ మేరకు మంగళవారం ఆత్మకూరులో నిర్వహించిన విద్యుత్ లోక్‌అదాలత్‌లో చైర్మెన్, సభ్యులకు వినతిపత్రం అందజేశారు. ఆత్మకూరు పట్టణంలో తరచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని, విద్యుత్ వినియోగానికి తగినంతగా విద్యుత్‌లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఆధునీకరించడంలేదని, 40సంవత్సరాల క్రితం వేసిన లైన్లు అధికలోడుతో తరచూ తెగిపోతున్నాయని, ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణం విస్తరిస్తున్నందున తదనుగుణంగా విద్యుత్‌లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడంలేదన్నారు. వినియోగదారులకు 24గంటలు నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలని, అదనంగా ఒక విద్యుత్‌సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. 2024-25లో విద్యుత్‌చార్జీలు విపరీతంగా పెంచడం, యూజర్‌చార్జీలు, సర్‌చార్జీలు తదితరాలు ప్రజలకు పెనుభారమవుతుందన్నారు. పేద,మధ్య తరగతి ప్రజలు అధికంగా విద్యుత్‌బిల్లులు చెల్లిస్తున్నందున వారి జీవనప్రమాణాలు దిగజారుతున్నాయని డేవిడ్‌రాజు పేర్కొన్నారు. ఎఫ్‌పిపిసిఎ చార్జీలు రద్దుచేయాలని, ట్రూఅప్‌చార్జీలు రద్దుచేయాలని, ఇప్పటివరకు చెల్లించిన ఈ చార్జీలను వినియోగదారులకు తిరిగి చెల్లించాలని ఆయన కోరారు. ఆత్మకూరు డివిజన్‌లో రైతులు విద్యుత్ సర్వీసులకొరకు డిపాజిట్లు చెల్లించినా ఇంకా కనెక్షన్లు ఇవ్వలేదన్నారు. రాజకీయజోక్యం లేకుండా రైతులు డిపాజిట్లు చెల్లించిన సీనియారిటీ ప్రకారం కనెక్షన్లు ఇవ్వాలని



ఆయన కోరారు. దేశవ్యాప్తంగా పాలసీఅంటూ రాష్ట్రంలో స్మార్ట్‌మీటర్లు ఏర్పాటు చేస్తున్నారని, 4వేలు విలువచేసే ఈ మీటర్లకు 12వేలు చెల్లించాలంటూ వినియోగదారులపై భారం మోపుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ స్మార్ట్ మీటర్లను విద్యుత్ సిబ్బంది కాకుండా ఆదాని కంపెనీల సిబ్బంది బిగిస్తున్నారని, పేద ప్రజల కష్టాన్ని కార్పోరేట్ కంపెనీలకు దోచిపెట్టడమేనని ఆయన విమర్శించారు. ఆదాని కంపెనీల జోక్యం చూస్తుంటే ప్రభుత్వం విద్యుత్‌రంగాన్ని ప్రవేటీకరణకే నని ఆయన పేర్కొన్నారు. స్మార్ట్‌మీటర్ల రీచార్జ్ విధానంవలన వినియోగదారుల సబ్సిడిలు, ఎస్‌సి,ఎస్టీలకు 200యూనిట్లలోపు ఉచితవిద్యుత్ రద్దవుతాయని, స్మార్ట్‌మీటర్లతో రైతులు పెనుభారం మోయాల్సి వస్తుందని, స్మిర్ట్‌మీటర్లు బిగించడాలన్ని నిలిపివేయాలని డేవిడ్‌రాజు కోరారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు షేక్ సంధాని, నాగేంద్ర, ఆవాజ్ ప్రతినిధి యస్థాని తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్ళుగా 2వేలమంది రైతులు కనెక్షన్లకోసం నిరీక్షణ

## రైతుసంఘ కార్యదర్శి కృష్ణప్రసాద్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు డివిజన్‌లో దాదాపు 2వేలమంది రైతులు 6వేల రూపాయలవంతున డిపాజిట్లు చెల్లించి రెండేళ్ళుగా విద్యుత్ కనెక్షన్లకోసం నిరీక్షిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఆత్మకూరు మండల ప్రధానకార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్ తీవ్ర ఆవేదనతో విమర్శించారు. ఈ మేరకు మంగళవారం ఆత్మకూరులో జరిగిన విద్యుత్ లోక్‌అదాలత్‌లో చైర్మెన్, సభ్యులకు ఫిర్యాదు చేయడంతోపాటు సమస్యను వివరించారు. డిపాజిట్లు చెల్లించి వ్యవసాయకనెక్షన్లకు దరఖాస్తులు చేసి రెండేళ్ళు దాటినా అధికారులు ట్రాన్స్‌ఫార్మర్లు, వైర్లు, విద్యుత్ పరికరాలు ఇవ్వడంతో అధికారులు విఫలమయ్యారని ప్రసాద్ పేర్కొన్నారు. రైతులు తమకు వ్యవసాయ కనెక్షన్లు ఇవ్వనందున పైర్లు పండించుకోలేక ఇబ్బందిపడుతున్నారని ఆయన వివరించారు. ఈవిషయమై విద్యుత్ డివిజనల్ ఇంజనీర్లను పలుదపాలు కలిసినా సమస్య పరిష్కారం కాలేదని, లోక్‌అదాలత్‌లో చైర్మెన్,సభ్యులు ఈపరిస్థితిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని, రైతులకు కనెక్షన్లు వెంటనే ఇవ్వాలంటూ ఆయన ఒక వినతిపత్రం అందజేశారు. ఆత్మకూరు పట్టణంలో విద్యుత్ అధికారులకు సంబంధంలేకుండా స్మార్ట్‌మీటర్లు బిగిస్తున్నారని, పాతమీటర్లకు జవాబుదారీ ఎవరిని, స్మార్ట్ మీటర్లకు నగదు వసూలు చేయరనే నమ్మకం ఏముందని ఆయన పేర్కొన్నారు. స్మార్ట్‌మీటర్లు బిగించిన తరువాత విద్యుత్ బిల్లులు అధికమయ్యాయని ప్రసాద్ పేర్కొన్నారు. వెంటనే స్మార్ట్ మీటర్లగురించి వినియోగదారులకు వివరించాలని ప్రసాద్ కోరారు. ఈకార్యక్రమంలో రైతుసంఘ నాయకులు లక్ష్మిపతి, కృష్ణమోహన్, పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో విద్యుత్ ప్రత్యేక లోక్‌అదాలత్




లోక్‌అదాలత్ నిర్వహిస్తున్న అధికారులు.



వినియోగదారులతో మాట్లాడుతున్న అధికారులు.

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో మంగళవారం ఉదయం 11.30గంటలకు ప్రత్యేకంగా విద్యుత్‌లోక్‌అదాలత్ నిర్వహించారు. స్థానిక విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ.శ్రీనివాసులు ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం ఈ లోక్‌అదాలత్‌ను ఎల్‌ఆర్‌పల్లిలోని విద్యుత్ కార్యాలయంలో ఉదయం 11.30గంటల నుండి నిర్వహించారు. ఈ లోక్‌అదాలత్‌లో చైర్‌పర్సన్ వి.శ్రీనివాస ఆంజనేయమూర్తి (రిటైర్డ్‌జడ్జి), ఆర్థిక సభ్యులు కె.రామ్మోహన్‌రావు, సాంకేతిక సభ్యులు ఎన్.ఎల్.అంజనీకుమార్, స్వతంత్ర సభ్యులు డబ్బు విజయలక్ష్మి పాల్గొన్నారు. ఆత్మకూరు, ఉదయగిరి, కలిగిరి సబ్‌డివిజన్ పరిధిలోని అన్ని సెక్షన్లకు సంబంధించి అనేకమంది విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలు వివరిస్తూ అర్జీలిచ్చారు. సమస్యలను అధికారులకు వివరించారు. నియోగదారులు అనాదిగా విద్యుత్ సమస్యలు పరిష్కారానికి నోచుకొనకుండా ఉండడం, సేవలు సక్రమంగా లేపోవడం తదితర సమస్యలను ఈ లోక్‌అదాలత్‌లో రాతపూర్వకంగా పిర్యాదులు చేశారు. అన్ని ఫిర్యాదులను స్వీకరించిన లోక్‌అదాలత్ కమిటీ ప్రతినిధులు ఆ వివరాలను తెలుసుకోవడంతోపాటు సంబంధిత అధికారులతో చర్చించారు. వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఈఈ శ్రీనివాసులు, డీఈలు, డివిజన్ పరిధిలోని అందరు ఏఈలు, సిబ్బంది, పలువురు రైతులు, విద్యుత్ వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## పొలం ఆక్రమణను అడ్డుకున్న దంపతులపై దాడి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం అప్పారావుపాళెంలో తమ పొలాన్ని ఓవ్యక్తి ఆక్రమించుకుంటుండగా అడ్డుకున్న తనపై, అడ్డం వచ్చిన తన భార్యపై దాడిచేసి గాయపరిచారని ఆగ్రామానికి చెందిన చంద్రా చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న చంద్రశేఖర్ విలేకరులతో మాట్లాడుతూ.. తమ స్వంత పొలాన్ని తమగ్రామానికి చెందిన చంద్రా దామోదర్ ఆక్రమించేందుకు యత్నిస్తుండగా తాను అడ్డుకున్నానన్నారు. తనపై, అక్కడే ఉన్న తనభార్యపై దాడిచేసి గాయపరిచాదని ఆయన తెలిపారు. తన సొంతపొలాన్ని దౌర్జన్యంగా ఆక్రమించుకోవడాన్ని అడ్డుకుంటే నానా దుర్భాషలాడుతూ దాడి చేసి గాయపరిచాదన్నారు. ఈ అన్యాయాన్ని అధికారులు పరిశీలించి తమపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని చంద్రశేఖర్ కోరారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయిని జమునారాణికి కాట్వా సన్మానం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఈనెల3న ఉద్యోగ విరమణ గావించనున్న వ్యాయామ ఉపాధ్యాయిని (ఎస్‌ఏ) గంగిశెట్టి జమునారాణిని మంగళవారం ఏపీ కాపుటీచర్స్‌అసోసియేషన్ (కాట్వా) నాయకులు, ఇతర సంఘాల నాయకులు ఘనంగా సన్మానించి ఉద్యోగవిరమణ శుభాకాంక్షలు తెలిపారు. 25సంవత్సరాల పాటు వివిధ పాఠశాలల్లో సేవలందించిన జమునారాణి వృత్తిపట్ల ఉన్న చిత్తశుద్ధి, అంకితభావం గురించి నాయకులు వివరించి ఆమెసేవలను కొనియాడారు. శేషజీవితం ప్రశాంతంగా, సుఖసంతోషాలతో కొనసాగాలని వారు ఆకాంక్షించారు. ఆమెను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించి ఉద్యోగవిరమణ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. జమునారాణికి ఏపికాట్వా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాట్వా ఆత్మకూరు నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొలగాని పెంచలయ్య, కొండమూరు శ్రీనివాసరావు, కాట్వా నాయకులు ఊచా చలపతి, పార్లపల్లి సుధాకర్‌రావు, హరి, యుటిఎఫ్ నాయకుడు హెచ్.హరికృష్ణ, ఆపస్ నాయకుడు కలిశెట్టి రవీంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు. ముందస్తుగా తనను సన్మానించి ఉద్యోగవిరమణ శుభాకాంక్షలు తెలిపినవారందరికీ జమునారాణి ధన్యవాదాలు తెలిపారు.

## వరికి ప్రత్యామ్నాయపంటల అవగాహనా



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం వాసిలి గ్రామంలో మంగళవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో వరికి ప్రత్యామ్నాయ పంటలు, భూసారపరీక్షల ప్రయోజనాలు గురించి రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సదస్సు నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈసదస్సులో జిల్లా వ్యవసాయాధికారిణి పి.సత్యవతి అతిథిగా హాజరై ప్రసంగించారు. వరికోతలు పూర్తయినతరువాత నేల సారం కోల్పోకుండేలా అదునుబట్టి ఆరుతడి పంటలైన మొక్కజొన్న, వేరుశనగ, వర్షాధారంగా అయితే పెసర, మినుము, నువ్వు సాగు చేసుకోవాలని ఆమె రైతులకు సూచించారు. ప్రతి రైతు తమ పొలాల్లో భూసారపరీక్షలు చేయించుకోవాలని, సాయిల్‌హెల్త్‌కార్డు పొందాలని కోరారు. జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయ సహాయవ్యవసాయ సంచాకులు పి.నర్సోజిరావు మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌కు అవసరమైన ఆరుతడి పంటలు లేదా వర్షాధార పంటల సాగు, ప్రయోజనాలు గురించి వివరించారు. డీపీవో కార్యాలయ ఏడిఏ సి.శేషగిరిరావు మాట్లాడుతూ భూసారపరీక్షల ఆవశ్యకత, మట్టినమూనాల సేకరణ విధానాల గురించి వివరించారు. అనంతరం భూసారపరీక్షల ఫలితాల కార్డులను అధికారులు రైతులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఏడిఏ వి.దేవసేనమ్మ, మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు, వీఏఏ పి.ఈశ్వరయ్య, ఎంపీఈఓ షేక్ ఖాజానవాజ్, పద్మయ్య, వాసిలి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.